NRT
AP Non Resident Telugu Society

E - Magazine
September 2026
Edition

NRT
AP Non Resident Telugu Society

Andhra Pradesh Non - Resident Telugu Society
(An Entity of Govt of AP)

» విషయ సూచిక

విషయం	పేజి నెం.
» AIతో మరింత సులభతరం కానున్న ప్రభుత్వ సేవలు	3
» ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లా ప్రజా పరిషత్‌లు	7
» రాష్ట్ర యువతకు విదేశాల్లో ఉద్యోగాలు	9
» విదేశాల్లో ప్రమాదం జరిగితే... కుటుంబానికి అండగా ఎవరు?	11
» విదేశీ చట్టాలు-శిక్షలు	
UAEలో ప్రవాసులకు రెండు ముఖ్యమైన చట్టపరమైన అంశాలు	15
» ఆంధ్రప్రదేశ్‌లో భూమి/ఇల్లు కొనాలనుకుంటున్నారా?	19
» ప్రవాసాంధ్ర వైభవం	
నెదర్లాండ్స్... చిన్న దేశం, పెద్ద అవకాశాలు-ప్రవాసాంధ్రుల కోసం ఒక పరిచయం	22
» ఆరోగ్యమే మహాభాగ్యం: గ్రేట్ బ్రిటన్‌లో 5 కిలోమీటర్ల పార్క్ రన్స్	
ప్రతి శనివారం నవ్వుతో మొదలయ్యే ఆరోగ్య వేడుక	26
» నార్వే క్యాబిన్ సంస్కృతి ప్రకృతి, కుటుంబం, ప్రశాంతత	28
» సమస్య-పరిష్కారం - ఏపీఎన్ఆర్టీ (APNRT) చొరవ:	33
» ప్రవాసాంధ్రుడి భూమి ఆక్రమణ, ఆస్తిలో జోక్యం, బెదిరింపులు	35
» రాజధాని- అమరావతి	
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం	
ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (FRRO)	37
» APNRT వార్తలు	38
» ఆంధ్రప్రదేశ్ పర్యాటకం	
చీరాల బీచ్ రిసార్ట్‌కు కొత్త కళ	40
» పండుగలు విశేషాలు - మన గణపతి - మన సంప్రదాయం	44
» ఆధ్యాత్మికం - నవవిధ భక్తి మార్గాలు - భగవంతుని చేరే తొమ్మిది మార్గాలు	52
» ఆంధ్ర సాహిత్యం - అక్షర సామ్రాజ్యానికి కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ	56

AIతో మరింత సులభతరం కానున్న ప్రభుత్వ సేవలు

» ప్రజల సమయం, శ్రమను తగ్గించే దిశగా ఆంధ్రప్రదేశ్ అడుగులు



ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ, ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, సులభంగా, పారదర్శకంగా ప్రజలకు అందించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. ఇప్పటికే డిజిటల్ గవర్నెన్స్‌లో అనేక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు కృత్రిమ మేధస్సు (Artificial Intelligence–AI) వంటి ఆధునిక సాంకేతికతలను ప్రభుత్వ పాలనలో మరింత విస్తృతంగా వినియోగించే దిశగా అడుగులు వేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & కమ్యూనికేషన్స్ (IT&C) శాఖ ప్రభుత్వ శాఖల్లో AI మరియు ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై దృష్టి సారించింది. ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సాయి ప్రసాద్, IT&C శాఖ కార్యదర్శి శ్రీ కాటంనేని భాస్కర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. సాంకేతికతను ప్రజా సేవల్లో మరింత సమర్థవంతంగా వినియోగించే అంశాలపై చర్చ జరిగింది. ఇటీవల నిర్వహించిన RTGS సమీక్షలో AI Assistant, AI Living Labs, AI Stack, Data Lake, DigiVerify, Blockchain వంటి ఆధునిక సాంకేతికతల వినియోగంపైనా చర్చ జరిగింది.

ఇప్పటికే డిజిటల్ సేవల్లో ముందంజ

AI వినియోగంపై దృష్టి సారిస్తున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ సాంకేతికత ఆధారంగా ప్రజలకు సేవలు అందించే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది. Real Time Governance Society (RTGS) ద్వారా ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సాంకేతిక మౌలిక వసతులు, డేటా, కమ్యూనికేషన్ వ్యవస్థలను ఉపయోగిస్తూ ప్రజలకు అవసరమైన సమాచారం, హెచ్చరికలు, ప్రభుత్వ సేవలను వేగంగా చేరవేసే విధానాలు అభివృద్ధి చేయబడ్డాయి. వీటిలో ముఖ్యంగా వర్ష సూచనలు, వాతావరణ పరిస్థితులకు సంబంధించిన సమాచారం, ప్రజలను అప్రమత్తం చేసే హెచ్చరికలు వంటి సేవలు ప్రజల దైనందిన జీవితంలో సాంకేతికత ఉపయోగాన్ని ప్రత్యక్షంగా చూపిస్తున్నాయి. భారీ వర్షాలు, తుఫాన్లు, వరదలు వంటి వాతావరణ పరిస్థితుల్లో ముందస్తు సమాచారం ప్రజలకు చేరడం ద్వారా వారు తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయ రంగంలోనూ వాతావరణ సమాచారం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటి వ్యవస్థలను భవిష్యత్‌లో AIతో అనుసంధానం చేయడం ద్వారా వాతావరణ డేటాను మరింత లోతుగా విశ్లేషించడం, ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించడం, సంబంధిత విభాగాలకు వేగంగా సమాచారం అందించడం, ప్రజలకు ప్రాంతానుసారంగా హెచ్చరికలు పంపడం వంటి సేవలను మరింత అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయి. సాంకేతికత వినియోగంలో తదుపరి దశ కేవలం సమాచారం అందించడం కాకుండా, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించి ముందస్తు చర్యలకు సహకరించడం. ఉదాహరణకు వర్షపాతం, వాతావరణ పరిస్థితులు, నీటి మట్టాలు, గత అనుభవాలు వంటి వివిధ రకాల డేటాను సమగ్రంగా విశ్లేషించడం ద్వారా వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించేందుకు డేటా ఆధారిత వ్యవస్థలు ఉపయోగపడవచ్చు. ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం విపత్తుల నిర్వహణలో సంబంధిత ప్రభుత్వ శాఖలకు నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడే అవకాశాన్ని కల్పిస్తుంది. ప్రజలకు కూడా అవసరమైన సమయంలో సరైన సమాచారం అందించడానికి ఇది దోహదపడుతుంది.

కార్యాలయానికి వెళ్లకుండానే సేవలు

ప్రభుత్వ సేవలను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల సమయం, శ్రమను తగ్గించడం ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం ఒక ప్రభుత్వ సేవ పొందేందుకు దరఖాస్తు, ధ్రువపత్రాలు, ధృవీకరణ వంటి అనేక ప్రక్రియలు అవసరమవుతున్నాయి. భవిష్యత్‌లో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న సమాచారాన్ని సురక్షితమైన విధానంలో అనుసంధానం చేయడం ద్వారా ఒకే సమాచారాన్ని పదేపదే సమర్పించాల్సిన అవసరాన్ని తగ్గించే అవకాశం ఉంది. AI, Data Lake, DigiVerify, Blockchain వంటి సాంకేతికతలు ఇందులో కీలక పాత్ర పోషించగలవు. DigiVerify వంటి వ్యవస్థలు ధ్రువపత్రాల పరిశీలనలో, Blockchain సమాచార విశ్వసనీయత మరియు భద్రతలో, AI సమాచారం విశ్లేషణ మరియు సరైన నిర్ణయ ఎంపికలో ఉపయోగపడే అవకాశం ఉంది.

'మన మిత్ర'తో ప్రభుత్వ సేవలు మరింత చేరువ

ప్రజలకు డిజిటల్ సేవలను మరింత సులభంగా అందించేందుకు WhatsApp ఆధారిత 'మన మిత్ర' వంటి వేదికలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు తమకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సమాచారం, దరఖాస్తు విధానాలు, సంబంధిత శాఖల వివరాలను డిజిటల్ వేదికల ద్వారా తెలుసుకునే అవకాశం కలుగుతోంది. భవిష్యత్‌లో AI ఆధారిత సహాయక వ్యవస్థలను ఇటువంటి వేదికలకు అనుసంధానం చేయడం ద్వారా ప్రజలు తమ సమస్యను సాధారణ భాషలో వివరించినప్పుడు,

దానికి సంబంధించిన సేవ లేదా ప్రభుత్వ విభాగాన్ని గుర్తించి, తదుపరి ప్రక్రియను సూచించే విధానాలు మరింత అభివృద్ధి చెందవచ్చు.

Data Lake - ప్రభుత్వ డేటాకు సమగ్ర దృక్పథం

ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఇప్పటికే విస్తారమైన సమాచారం అందుబాటులో ఉంది. ఆరోగ్యం, వ్యవసాయం, రెవెన్యూ, సంక్షేమం, విద్య, ఉపాధి, ప్రజా ఫిర్యాదులు, విపత్తుల నిర్వహణ తదితర రంగాలకు సంబంధించిన డేటాను సమగ్రంగా విశ్లేషించగలిగితే పాలన మరింత డేటా ఆధారితంగా మారుతుంది. ఈ నేపథ్యంలో Data Lake వంటి వ్యవస్థలు వివిధ వనరుల నుంచి వచ్చే సమాచారాన్ని సమగ్రంగా నిర్వహించేందుకు ఉపయోగపడవచ్చు. AI ఆ డేటాను విశ్లేషించడం ద్వారా ప్రజల అవసరాలు, సమస్యల ధోరణులు, సేవల వినియోగం వంటి అంశాలను గుర్తించేందుకు ప్రభుత్వానికి సహకరించగలదు. అన్ని శాఖల కు సంబంధించిన డాటాను RTGS తో అనుసంధానించే ప్రక్రియలు ప్రారంభమయ్యాయి.

AI - కేవలం సాంకేతికత కాదు... ప్రజా సేవకు కొత్త సాధనం

ప్రభుత్వ పాలనలో AI వినియోగం అంటే కేవలం కంప్యూటర్లకు కొత్త సామర్థ్యాలు జోడించడం కాదు. ప్రజల సమస్యలను త్వరగా అర్థం చేసుకోవడం, అందుబాటులో ఉన్న సమాచారాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం, సేవల ప్రక్రియను సరళీకరించడం, ప్రభుత్వ నిర్ణయాలకు మెరుగైన సమాచారాన్ని అందించడం వంటి విస్తృత ప్రయోజనాలను ఇది అందించగలదు. ఇప్పటికే ఉన్న RTGS డిజిటల్ సేవలు + Data Lake + AI + DigiVerify + Blockchain + 'మన మిత్ర' వంటి సాంకేతిక వ్యవస్థలను సమన్వయించడం ద్వారా, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే విషయంలో మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉంది.

భద్రత, గోప్యతకు సమాన ప్రాధాన్యం

డిజిటల్ పాలన విస్తరిస్తున్న కొద్దీ ప్రజల డేటా భద్రత, గోప్యత కూడా అత్యంత ముఖ్యమైన అంశాలుగా మారుతున్నాయి. AI, Data Lake వంటి వ్యవస్థలను వినియోగించే సమయంలో డేటా భద్రత, సైబర్ సెక్యూరిటీ, యాక్సెస్ కంట్రోల్, ప్రామాణీకరణ, గోప్యత, మానవ పర్యవేక్షణ వంటి అంశాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రజలకు వేగంగా సేవలు అందించడంతో పాటు, వారి సమాచారాన్ని సురక్షితంగా నిర్వహించడం కూడా డిజిటల్ పాలనలో అంతర్భాగం కావాలి. ఆంధ్ర ప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (APTS) ఆంధ్ర ప్రదేశ్ డేటా సెంటర్ (APSDC) వంటి సంస్థలు కూడా దీనిలో భాగస్వామ్యం కాబోతున్నాయి.

భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ — సాంకేతికతతో ప్రజల వద్దకు ప్రభుత్వం

వర్షం వచ్చే ముందు హెచ్చరిక నుంచి ప్రభుత్వ సేవ కోసం డిజిటల్ దరఖాస్తు వరకు, విపత్తు నిర్వహణ నుంచి సంక్షేమ పథకాల అమలు వరకు—సాంకేతికత ప్రజల జీవితాల్లో ఇప్పటికే ఒక ముఖ్యమైన

భాగంగా మారుతోంది. ఇప్పుడు AI వంటి ఆధునిక సాంకేతికతల అనుసంధానంతో ఈ సేవలను మరింత తెలివైనవి, వేగవంతమైనవి, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైనవిగా తీర్చిదిద్దే అవకాశం ఉంది. "ప్రభుత్వం ప్రజల వద్దకు" అనే భావనను సాంకేతికత ద్వారా మరింత బలోపేతం చేయడమే డిజిటల్ పాలన యొక్క ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే కొనసాగుతున్న RTGS ఆధారిత డిజిటల్ సేవలు, వాతావరణ మరియు వర్ష సూచనలు, ప్రజా సమాచార వ్యవస్థలు, 'మన మిత్ర' వంటి సేవలకు AI, Data Lake, AI Stack, DigiVerify, Blockchain వంటి ఆధునిక సాంకేతికతలు తోడైతే, భవిష్యత్‌లో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రవాసాంధ్రులకూ ఉపయోగకరం

ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన లక్షలాది మంది ప్రవాసాంధ్రులు (NRTs) ప్రపంచంలోని వివిధ దేశాల్లో నివసిస్తున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ సేవలు, ధ్రువపత్రాలు, పెట్టుబడులు, కుటుంబ సభ్యులకు సంబంధించిన సేవలు, సంక్షేమ పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో డిజిటల్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. విదేశాల్లో ఉన్న NRTలు ప్రతి చిన్న పని కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ప్రత్యక్షంగా సంప్రదించడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో డిజిటల్ గవర్నెన్స్, AI ఆధారిత సేవలు, WhatsApp వేదికలు, ఆన్లైన్ ధృవీకరణ వంటి సదుపాయాలు వారికి ప్రభుత్వంతో అనుసంధానాన్ని మరింత సులభతరం చేయనున్నాయి. APNRT Society ద్వారా అందించే NRI సంక్షేమం, ఫిర్యాదుల పరిష్కారం, అత్యవసర సహాయం, పెట్టుబడులు, వాణిజ్యం వంటి సేవలను కూడా భవిష్యత్తో మరింత సమగ్ర డిజిటల్ వ్యవస్థలతో అనుసంధానం చేయడానికి అవకాశం ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లా ప్రజా పరిషత్‌లు

» కొత్త జిల్లాలకు అనుగుణంగా స్థానిక పాలనలో కీలక మార్పు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక పాలనా వ్యవస్థను కొత్త జిల్లాల సరిహద్దులకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించే ప్రక్రియలో భాగంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లు (Zilla Praja Parishads – ZPPs) అమల్లోకి వచ్చాయి. ఇప్పటివరకు 13 ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన కొనసాగిన జిల్లా ప్రజా పరిషత్‌ల స్థానంలో కొత్త జిల్లాల వారీగా ప్రత్యేక జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం జిల్లా స్థాయి పరిపాలనా వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, పంచాయతీరాజ్ వ్యవస్థలోని జిల్లా ప్రజా పరిషత్‌లు పాత జిల్లాల పరిధిలోనే కొనసాగాయి. దీంతో కొత్త జిల్లాల పరిపాలనా పరిధులకు అనుగుణంగా పంచాయతీరాజ్ సంస్థల పునర్వ్యవస్థీకరణ అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో 28 జిల్లాల పరిధికి అనుగుణంగా ZPP వ్యవస్థను పునర్వ్యవస్థీకరించారు. దీంతో జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల సమన్వయానికి స్పష్టమైన పరిధి ఏర్పడింది.

జిల్లా అభివృద్ధిలో ZPPల పాత్ర

జిల్లా ప్రజా పరిషత్ అనేది పంచాయతీరాజ్ వ్యవస్థలోని మూడో అంచె, అంటే జిల్లా స్థాయి స్థానిక స్వపరిపాలనా సంస్థ. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో అమలయ్యే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా స్థాయిలో సమన్వయం కల్పించడం ZPPల ప్రధాన బాధ్యతల్లో ఒకటి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, పారిశుద్ధ్యం, తాగునీరు, ఆరోగ్యం, గ్రామీణ రహదారులు, సామాజిక సంక్షేమం

తదితర రంగాల్లో ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు జిల్లా ప్రజా పరిషత్‌లు సమన్వయ వేదికగా పనిచేస్తాయి. కొత్త జిల్లాల వారీగా ZPPలు ఏర్పడటంతో ఆయా ప్రాంతాల స్థానిక అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం మరింత సులభతరం కానుంది.

ప్రజా ప్రతినిధులకు కీలక వేదిక

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సభలో సంబంధిత ప్రాంతాలకు చెందిన జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ZPTC) సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తదితరులు భాగస్వాములుగా ఉంటారు. దీంతో గ్రామీణ ప్రాంతాల సమస్యలు జిల్లా స్థాయి వేదికపై చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. వివిధ మండలాలు, గ్రామాల అభివృద్ధి అవసరాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యతలను నిర్ణయించడంలో ZPPలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

ప్రతి జిల్లా ప్రజా పరిషత్‌కు ఎన్నికైన చైర్‌పర్సన్/అధ్యక్షుడు రాజకీయ నాయకత్వం వహిస్తారు. పరిపాలనా వ్యవహారాలను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO) నిర్వహిస్తారు. ప్రజా ప్రతినిధులు స్థానిక అవసరాలు, అభివృద్ధి అంశాలను ముందుకు తీసుకెళ్లగా, అధికారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాల అమలు, పరిపాలనా సమన్వయం, పర్యవేక్షణ వంటి బాధ్యతలను నిర్వహిస్తారు.

కొత్త జిల్లాలు – కొత్త అవకాశాలు

కొత్త ZPP వ్యవస్థ కేవలం కార్యాలయాల పునర్విభజనకే పరిమితం కాకుండా, స్థానిక అవసరాలకు అనుగుణంగా పరిపాలనను మరింత చేరువ చేసే అవకాశంగా నిలుస్తుంది. NTR, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు వంటి కొత్త జిల్లాలకు ప్రత్యేక జిల్లా ప్రజా పరిషత్ వ్యవస్థ ఏర్పడటంతో ఆయా జిల్లాల భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు అవకాశం ఉంటుంది. జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండలాలు, గ్రామ పంచాయతీల మధ్య సమన్వయం కూడా మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు ఇది దోహదపడుతుంది.అయితే ఈ వ్యవస్థ విజయవంతం కావాలంటే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక సంస్థలు, ప్రజలు పరస్పర సమన్వయంతో పనిచేయాలి. గ్రామ స్థాయిలో గుర్తించిన సమస్యలు మండల స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి చేరి, వాటిపై సమగ్రంగా చర్చించి పరిష్కారాలను రూపొందించే విధంగా వ్యవస్థ పనిచేసినప్పుడే వికేంద్రీకృత పాలన లక్ష్యం నెరవేరుతుంది.

అభివృద్ధికి వికేంద్రీకరణే బలం

కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా ప్రజా పరిషత్‌ల పునర్వ్యవస్థీకరణ కూడా కీలకమైన అడుగుగా నిలుస్తోంది. కొత్త ZPPలు తమ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల అవసరాలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. గ్రామం నుంచి మండలం, మండలం నుంచి జిల్లా వరకు ప్రజల అవసరాలు సమర్థవంతంగా ప్రతిబింబించేలా స్థానిక సంస్థలు పనిచేస్తేనే వికేంద్రీకరణ సార్థకమవుతుంది. 28 జిల్లా ప్రజా పరిషత్‌ల కొత్త వ్యవస్థ ద్వారా స్థానిక సమస్యలకు స్థానిక స్థాయిలోనే పరిష్కారాలను అన్వేషించే అవకాశం పెరగడంతో పాటు, జిల్లా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు మరింత స్పష్టమైన వేదిక ఏర్పడింది. ప్రజల భాగస్వామ్యం, ప్రజా ప్రతినిధుల చొరవ, అధికార యంత్రాంగం సమన్వయం కలిసి పనిచేస్తే కొత్త జిల్లా ప్రజా పరిషత్ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధికి మరింత బలమైన పునాదిగా నిలిచే అవకాశం ఉంది.

రాష్ట్ర యువతకు విదేశాల్లో ఉద్యోగాలు

» జర్మనీలో 44 మంది ఆంధ్రప్రదేశ్ నర్సులకు ఉద్యోగాలు.. దుబాయిలో 9 మంది డ్రైవర్లు

విదేశాల్లో ఉద్యోగాలు నేటి యువత కల. సంపన్న కుంటుంబాలకు చెందిన విద్యార్థులకే అది పరిమితం కాకుండా వారి కలలను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. OMCAP ద్వారా విదేశాల్లో నియామక అవకాశాలను పెంపొందించేందుకు రాష్ట్ర యువతకు కావలసిన శిక్షణను అందిస్తుంది. OMCAP ద్వారా అందించిన శిక్షణతో రాష్ట్రానికి చెందిన 53 మంది యువత విదేశాల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇందులో 44 మంది జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు, 9 మంది దుబాయిలో డ్రైవర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణతో పాటు విదేశీ ఉద్యోగానికి సంబంధించిన ఇతర ప్రక్రియల్లో సహకారం అందించారు. జర్మనీలో ఉద్యోగాలు పొందిన నర్సులు అక్కడి వృత్తిపరమైన అర్హతల గుర్తింపు (Professional Recognition)

ప్రక్రియను పూర్తి చేసుకున్న అనంతరం ఉద్యోగాల్లో చేరనున్నారు. ఇందుకు అవసరమైన జర్మన్ భాషా నైపుణ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకునేలా శిక్షణ అందిస్తున్నారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు OMCAP ద్వారా మరిన్ని దేశాల్లో నియామక అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయి. Overseas Manpower Company Andhra Pradesh Limited (OMCAP) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులను సత్కరించి, జర్మనీ ఉద్యోగాలకు ఎంపికైన నర్సులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. Project Vasudha కింద నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగానికి అవసరమైన శిక్షణ అందించారు. అలాగే వీసా ప్రాసెసింగ్, అంతర్జాతీయ ప్రయాణానికి సంబంధించిన సహాయాన్ని ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో APSSDC, APNRT, OMCAP మరియు భాగస్వామ్య సంస్థ 2COMS కలిసి పనిచేశాయి. ఎంపికైన నర్సులకు నెలకు సుమారు ₹3 లక్షల నుంచి ₹4 లక్షల వరకు వేతనం లభించనున్నట్లు సమాచారం. ఇప్పటికే Project Vasudha తొలి బ్యాచ్‌కు చెందిన ముగ్గురు నర్సులు జర్మనీకి వెళ్లారు. APNRT కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో APNRT, OMCAP, APSSDC కు చెందిన అధికారులు ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు.

విదేశాల్లో ప్రమాదం జరిగితే...
కుటుంబానికి అండగా ఎవరు?

ప్రవాసం అంటే కేవలం ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లడం కాదు. కుటుంబ భవిష్యత్తు కోసం, పిల్లల చదువుల కోసం, ఆర్థిక స్థిరత్వం కోసం వేలాది మంది భారతీయులు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల యువత విదేశాలకు వెళ్తున్నారు. విదేశాల్లో జీవితం ఎప్పుడూ సాఫీగా ఉండదు. రోడ్డు ప్రమాదాలు, పని ప్రదేశాల్లో ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, అనారోగ్యం కారణంగా హఠాన్మరణం వంటి ఊహించని సంఘటనలు ప్రవాస కుటుంబాలను ఒక్కసారిగా విషాదంలోకి నెట్టేస్తున్నాయి. అప్పులు చేసి ఉన్నత విద్యకోసమో లేకపోతే జీవనోపాధికోసమో తమ పిల్లల్ని విదేశాలకు పంపుతున్న తల్లితండ్రులకు ఇటువంటి సంఘటనలు తీరని విషాదాన్ని మిగులుస్తున్నాయి. ఇటువంటి సంఘటనలతో వారిపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలు తలక్రిందులవుతున్నాయి. అసలు ఇలాంటి సమయంలో కుటుంబానికి అండగా ఎవరు ఉంటారు? ఎవరిని సంప్రదించాలి? ఎలాంటి సహాయం అందుతుంది? అనే విషయాలపై ప్రతి ప్రవాస ఆంధ్రుడితో పాటు వారి కుటుంబ సభ్యులకు అవగాహన ఉండాలి.

ప్రమాదం జరిగిన వెంటనే ఎవరిని సంప్రదించాలి?

విదేశాల్లో ప్రమాదం జరిగినప్పుడు బాధితుడి కుటుంబం తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతుంది. తెలియని దేశం, తెలియని చట్టాలు, భాషా సమస్యలు, అధికారిక ప్రక్రియలు, ఇవన్నీ కుటుంబాన్ని మరింత ఒత్తిడికి గురిచేస్తాయి. విదేశాల్లో ప్రమాదం జరిగినప్పుడు ముందుగా సంబంధిత దేశంలోని స్థానిక అత్యవసర సేవలను సంప్రదించాలి. అనంతరం అక్కడి

భారత రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ కు సమాచారం ఇవ్వడం అత్యంత ముఖ్యం. భారతీయ రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు సాధారణంగా ప్రమాదానికి గురైన భారతీయుల విషయంలో స్థానిక అధికారులతో సమన్వయం చేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేయడం, అవసరమైనప్పుడు పత్రాల ప్రక్రియలో మార్గనిర్దేశం చేయడం వంటి సహాయం అందించగలవు.

ప్రమాదం జరిగినప్పుడు బాధితుడి కుటుంబ సభ్యులు తనంతట తానుగా విదేశీ అధికారులను సంప్రదించాల్సిన అవసరం లేదు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రవాస సేవా సంస్థలను ఆశ్రయించవచ్చు. ప్రవాసాంధ్రులకు విదేశాల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ సమన్వయ పాత్ర పోషిస్తుంది. చాలా దేశాల్లో APNRT కో ఆర్డినేటర్లను నియమించింది. అవసరమైన సందర్భంలో వారిని సంప్రదించవచ్చు. కో-ఆర్డినేటర్ల సహాయంతో మీ సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చు. రాయబార కార్యాలయం లేదా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రమాదానికి సంబంధించిన మొత్తం ఖర్చును భరిస్తుందని భావించడం సరికాదు. అందుబాటులో ఉన్న నిబంధనలు, పరిస్థితులు, బాధితుడి బీమా, యజమాని బాధ్యత, స్థానిక చట్టాలు తదితర అంశాల ఆధారంగా సహాయం మారుతుంది.

బాధితుడి వివరాలను సేకరించడం, కుటుంబ సభ్యులతో సమన్వయం చేయడం, భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్తో సంప్రదింపులు, స్థానిక అధికారులతో అవసరమైన సమన్వయం, మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియపై మార్గదర్శకత్వం, బీమా క్లెయిమ్కు అవసరమైన పత్రాలపై అవగాహన, యజమాని లేదా సంబంధిత సంస్థ నుంచి రావాల్సిన పరిహారం గురించి మార్గనిర్దేశం, కుటుంబానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలపై సమాచారం వంటి అంశాల్లో APNRT 24x7 హెల్ప్ లైన్ ను సంప్రదిస్తే కావలసిన సహాయం అందించకలదు.

బీమా ఉంటే కుటుంబానికి ఆర్థిక రక్షణ

ప్రమాదం జరిగిన తర్వాత కుటుంబం ఎదుర్కొనే ప్రధాన సమస్య ఆర్థిక భారం. ఆసుపత్రి ఖర్చులు, అత్యవసర చికిత్స, మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ఖర్చులు, ప్రమాద మరణానికి సంబంధించిన పరిహారం వంటి అంశాలు కుటుంబంపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. అందువల్ల విదేశాలకు వెళ్లే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సిన విషయం ప్రయాణం లేదా ఉద్యోగానికి అనుగుణమైన సరైన బీమా రక్షణ పొందడం. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకునే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవాసాంధ్రుల కోసం ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని ప్రవేశ పెట్టింది. APNRT ద్వారా ఈ భీమా సౌకర్యం పొందవచ్చు.

విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న సమయంలో పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే, సంబంధిత దేశంలోని కార్మిక చట్టాల ప్రకారం యజమాని లేదా బీమా సంస్థ బాధ్యత ఉండవచ్చు. దీనికోసం ఉద్యోగ ఒప్పందం, Employee ID, Work Per-mit/ Residence Permit, జీతం వివరాలు, యజమాని వివరాలు, ప్రమాదానికి సంబంధించిన పోలీసు/వైద్య నివేదికలు, బీమా పాలసీ వివరాలు వంటి పత్రాలను భద్రపరచుకోవడం చాలా ముఖ్యం.

మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడం

విదేశాల్లో మరణం సంభవించినప్పుడు కుటుంబానికి అత్యంత బాధాకరమైన అంశం మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడం. ఈ ప్రక్రియలో స్థానిక పోలీసు మరియు వైద్య అధికారుల నుంచి అవసరమైన పత్రాలు, మరణ ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ తదితర పత్రాలు అవసరం కావచ్చు. ఈ ప్రక్రియ ఒక్కో దేశానికి ఒక్కో విధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో కుటుంబ సభ్యులు తొందరపడి అనధికార వ్యక్తులను ఆశ్రయించకుండా, భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్ మరియు సంబంధిత

రాష్ట్ర ప్రభుత్వ ప్రవాస సేవా సంస్థలతో సమన్వయం చేసుకోవడం మంచిది. ఈ విషయంలో సహాయం కోసం APNRT 24x7 హెల్ప్ లైన్ ను సంప్రదిస్తే సరైన సలహాలు అందించగలదు. అలాగే మృతదేహాన్ని ఎయిర్పోర్ట్ నుంచి స్వగ్రామానికి తరలించడంలో ఉచిత అంబులెన్సు సేవలను పొందవచ్చు. ప్రమాదం జరిగిన తర్వాత సహాయం కోసం వెతకడం కంటే, ఇటువంటి పరిస్థితులు తలెత్తినప్పుడు ఏ విధంగా స్పందించాలి అనే విషయంలో కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉండటం మంచిది.

విదేశాలకు వెళ్లే ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యులకు క్రింది వివరాలను అందించాలి

పాస్పోర్ట్ నంబర్ మరియు కాపీ, వీసా/రెసిడెన్స్ పర్మిట్ వివరాలు, ఉద్యోగ సంస్థ పేరు, చిరునామా, ఫోన్ నంబర్, స్థానిక నివాస చిరునామా, అత్యవసర పరిస్థితులలో ఎవరిని సంప్రదించాలో ఆ వ్యక్తి వివరాలు, బీమా పాలసీ వివరాలు, బ్యాంకు ఖాతా మరియు నామినీ వివరాలు, ఉద్యోగ ఒప్పందం కాపీ, భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్ సంప్రదింపు వివరాలు, APNRT హెల్ప్ లైన్ నెంబర్ వీటన్నింటిని కుటుంబ సభ్యులకు షేర్ చేయండి. ఈ వివరాలు ఒకచోట భద్రపరచి, కుటుంబంలోని కనీసం ఇద్దరు సభ్యులకు అందుబాటులో ఉంచడం మంచిది.

విదేశాలకు వెళ్లే ముందు ఉద్యోగం, జీతం, వీసా గురించి ఎంతగా ఆలోచిస్తామో, పాస్ పోర్ట్ తో పాటు భీమా పొందడం కూడా అంతే ముఖ్యం. విదేశాల్లో అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం కన్నీళ్లతో పాటు అధికారిక ప్రక్రియల మధ్య ఒంటరిగా నిలబడకూడదు. ప్రవాసం ఒక కల అయితే, ఆ కలకు రక్షణ కల్పించడం కుటుంబం, ప్రభుత్వం, సమాజం మన అందరి బాధ్యత. భారత దౌత్య కార్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, APNRTS వంటి ప్రవాస సేవా సంస్థలు, బీమా సంస్థలు, యజమానులు, స్థానిక అధికారులు ప్రతి ఒక్కరూ తమ పరిధిలో బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది.


NRT
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రుల సంక్షేమమే
APNRTS లక్ష్యం
ఉచిత సభ్యత్వంతో పొందే సేవలు
ప్రవాసాంధ్ర భరోసా బీమా
ఇంపోర్ట్ & ఎక్స్‌పోర్ట్ గైడెన్స్
పుణ్యక్షేత్రాల్లో VIP దర్శనాలు
ఇండియాకు తిరిగి రావడానికి సహాయం
ఉచిత అంబులెన్స్ సేవలు, ఇతర సేవలు
QR స్కాన్ చేసి ఫ్రీ మెంబెర్ షిప్ పొందండి.
24/7
పూర్తి సమాచారం కోసం మా హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించగలరు.
+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in

UAEలో ప్రవాసులకు రెండు ముఖ్యమైన చట్టపరమైన అంశాలు

» 1) ప్రయాణ నిషేధం (Travel Ban)

» 2) నిర్బంధ కాలం పొడిగింపుపై అప్పీల్ హక్కు

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)లో ఉద్యోగం, వ్యాపారం లేదా నివాసం కోసం ఉంటున్న ప్రవాసులు అక్కడి స్థానిక చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యం. ముఖ్యంగా క్రిమినల్ కేసులు లేదా పోలీసు దర్యాప్తులకు సంబంధించిన పరిస్థితులు ఎదురైనప్పుడు దేశం విడిచి వెళ్లవచ్చా? ప్రయాణ నిషేధం (Travel Ban) విధించారా? నిర్బంధం కొనసాగితే దానిపై అప్పీల్ చేసుకోవచ్చా? వంటి ప్రశ్నలు కీలకంగా మారతాయి. UAE Criminal Procedure Lawలోని Federal Decree-Law No. 38 of 2022లో ఈ అంశాలకు సంబంధించి ముఖ్యమైన నిబంధనలు ఉన్నాయి. అందులో ప్రవాసులు ప్రత్యేకంగా తెలుసుకోవాల్సిన రెండు అంశాలు Travel Ban మరియు Detention Extensionపై Appeal.

విచారణ సమయంలో Travel Ban – దేశం విడిచి వెళ్లే ముందు జాగ్రత్త

UAEలో ఉద్యోగం, వ్యాపారం లేదా నివాసం కోసం ఉంటున్న ప్రవాసాంధ్రులు ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలి. క్రిమినల్ ఫిర్యాదు, పోలీసు దర్యాప్తు లేదా కోర్టు వ్యవహారాన్ని ఎదుర్కొంటున్న వారు, కుటుంబ అత్యవసర పరిస్థితి, ఉద్యోగ అవసరం, వ్యాపార పనుల kosam స్వదేశానికి

వెళ్లాల్సిన సందర్భంలో తమపై Travel Ban ఏదైనా అమల్లో ఉందా లేదా అనే విషయాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలి. ప్రత్యేకంగా, స్వదేశంలో ఉన్న కుటుంబ సభ్యులను కలవడానికి లేదా అత్యవసర పరిస్థితుల్లో భారత్కు రావాల్సి ఉన్నప్పటికీ, తమపై Travel Ban ఉన్న విషయం తెలియకుండానే విమాన ప్రయాణానికి ప్రయత్నించడం సమస్యలను మరింత క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. అందువల్ల, ప్రయాణానికి ముందు తమ న్యాయపరమైన స్థితిని స్పష్టంగా తెలుసుకుని, అవసరమైతే UAEలోని సంబంధిత అధికారులను లేదా అర్హత కలిగిన న్యాయ నిపుణుడిని సంప్రదించిన తర్వాతే ప్రయాణ నిర్ణయం తీసుకోవడం ప్రవాసాంధ్రులకు ఎంతో ముఖ్యం.

ఎవరు అప్రమత్తంగా ఉండాలి?

UAEలో క్రిమినల్ కేసు లేదా దర్యాప్తును ఎదుర్కొంటున్న ప్రవాసులు:

- తమపై Travel Ban ఉందా లేదా అనే విషయాన్ని ముందుగా తెలుసుకోవాలి;
- పాస్‌పోర్ట్‌కు సంబంధించి ఏదైనా ఆదేశం ఉందా అని నిర్ధారించుకోవాలి;
- కేసు లేదా దర్యాప్తు కొనసాగుతున్నంతకాలం ప్రయాణానికి సంబంధించిన న్యాయపరమైన పరిస్థితిని తెలుసుకోవాలి;
- అవసరమైతే UAEలో అర్హత కలిగిన న్యాయ నిపుణుడి సలహా తీసుకోవాలి.

నిర్బంధ కాలం పొడిగింపుపై అప్పీల్ హక్కు

క్రిమినల్ దర్యాప్తులో మరో ముఖ్యమైన అంశం నిర్బంధం (Detention).

ఒక వ్యక్తిని దర్యాప్తు లేదా కేసు విచారణలో భాగంగా నిర్బంధించినప్పుడు, ఆ నిర్బంధాన్ని కొనసాగించడానికి లేదా పొడిగించడానికి చట్టపరమైన ప్రక్రియ ఉంటుంది.

Federal Decree-Law No. 38 of 2022లోని ఆర్టికల్ 133 నిందితుడికి నిర్బంధ కాలం పొడిగింపుపై అప్పీల్ చేసే హక్కును కల్పిస్తుంది. అంటే, నిర్బంధాన్ని కొనసాగించాలనే లేదా పొడిగించాలనే నిర్ణయంపై చట్టం నిర్దేశించిన విధానంలో అభ్యంతరం వ్యక్తం చేయడానికి లేదా అప్పీల్ చేసేందుకు నిందితుడికి అవకాశం ఉంటుంది. ఇది దర్యాప్తు సమయంలో వ్యక్తికి అందుబాటులో ఉండే ముఖ్యమైన న్యాయపరమైన రక్షణల్లో ఒకటి.

ప్రవాసులు గుర్తుంచుకోవాల్సిన విషయం

UAEలో ఒక ప్రవాసుడు పోలీసు దర్యాప్తు లేదా క్రిమినల్ కేసులో భాగంగా నిర్బంధించబడినప్పుడు, పరిస్థితిని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే తగిన న్యాయ సలహా తీసుకోవడం ముఖ్యం. నిర్బంధ కాలం, దాని పొడిగింపు మరియు అప్పీల్‌కు సంబంధించిన విధానం, కేసు స్వభావం, వర్తించే చట్టాలు మరియు సంబంధిత న్యాయపరమైన పరిస్థితులపై ఆధారపడి ఉండవచ్చు. కాబట్టి "నన్ను ఎంతకాలం నిర్బంధించవచ్చు?", "నిర్బంధం పొడిగిస్తే ఏం చేయాలి?" వంటి సందేహాలు తలెత్తినప్పుడు, సంబంధిత న్యాయ ప్రక్రియను పూర్తిగా అర్థం చేసుకుని తదుపరి చర్యలు తీసుకోవాలి.

ప్రవాసులకు ముఖ్యమైన సందేశం

UAEలో నివసిస్తున్న ప్రవాసులు, ముఖ్యంగా క్రిమినల్ కేసు లేదా దర్యాప్తును ఎదుర్కొంటున్న వారు Travel Ban మరియు Detention Extension వంటి అంశాలను తేలికగా తీసుకోకూడదు. దేశం విడిచి వెళ్లే ముందు Travel Ban పరిస్థితిని తెలుసుకోవడం, నిర్బంధం పొడిగించినప్పుడు అందుబాటులో ఉన్న అప్పీల్ హక్కు గురించి తెలుసుకోవడం ప్రతి ప్రవాసుడికి ముఖ్యమైన విషయం. చట్టపరమైన సమస్య ఎదురైనప్పుడు అనధికారిక సమాచారం లేదా సోషల్ మీడియా సందేశాలపై మాత్రమే ఆధారపడకుండా, UAEలో అర్హత కలిగిన న్యాయ నిపుణుడి సలహా తీసుకుని, వర్తించే చట్టపరమైన విధానాల ప్రకారం ముందుకు సాగడం సముచితం.

జాగ్రత్త.. జాగ్రత్త.. జాగ్రత్త!

పాస్‌పోర్ట్, బ్యాంకు వివరాలను గోప్యంగా ఉంచండి

UAEలో జరుగుతున్న మోసాలకు బలి కావద్దు

విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలనుకునే ప్రవాసులు కొంతమంది మోసగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. ముఖ్యంగా యూఏఈలో నకిలీ ఏజెంట్లు, మధ్యవర్తులు చెప్పే ఆకర్షణీయమైన మాటలను నమ్మి అప్పులు చేసి వెళ్లే ముందు పూర్తి వివరాలను తెలుసుకోవడం చాలా అవసరం.

ఆరు నెలల ఉద్యోగం అంటూ మోసం

"ఆరు నెలల ప్రాజెక్ట్.. రూ.6 లక్షల వరకు సంపాదించవచ్చు", "మూడు నెలల్లో రూ.3 లక్షలు సంపాదించవచ్చు", "రూమ్, ఫుడ్ ఉచితం" అంటూ కొంతమంది ఏజెంట్లు నిరుద్యోగులను ఆకర్షిస్తున్నట్లు సమాచారం. అయితే యూఏఈ వెళ్లిన తర్వాత పరిస్థితి మారిపోవచ్చు. చెప్పిన ఉద్యోగం లేకపోవడం, తక్కువ వేతనంతో చిన్నచిన్న పనులు చేయించడం, పాస్‌పోర్ట్‌ను తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. మూడు నెలల ఉద్యోగం కాస్తా ఎనిమిది నెలలు అవుతుంది. ఆరు నెలల ప్రాజెక్ట్ కాస్తా సంవత్సరం దాటుతుంది. ఈ సమయంలో పాస్‌పోర్ట్ తమ వద్ద లేకపోవడంతో బాధితులు మరింత ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుంది. అసలు మోసం ఇక్కడే మొదలవుతుంది. "డాక్యుమెంట్లు వెరిఫికేషన్", "బ్యాంకు ప్రక్రియ", "వీసా/ఉద్యోగ సంబంధిత పని" అంటూ పాస్‌పోర్ట్ కాపీలు, Emirates ID వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, బయోమెట్రిక్ వివరాలు లేదా ముఖ గుర్తింపు (Face Scan) వంటి సున్నితమైన సమాచారాన్ని అడిగితే అప్రమత్తంగా ఉండాలి.

ఈ వివరాలను దుర్వినియోగం చేస్తే బాధితుడికి తెలియకుండానే క్రెడిట్ కార్డులు లేదా రుణాల కోసం దరఖాస్తులు చేయబడే ప్రమాదం ఉంది. పెద్ద మొత్తంలో రుణాలు లేదా క్రెడిట్ సదుపాయాలు తీసుకునే మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, ఎలాంటి పత్రాలపై సంతకం చేస్తున్నారో, ఏ ప్రయోజనం కోసం మీ వివరాలు తీసుకుంటున్నారో

తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఇలాంటి మోసాలకు సంబంధించి UAEలో అధికారులు గతంలో చర్యలు తీసుకున్నట్లు సమాచారం. నేరం రుజువైతే జైలు శిక్ష, జరిమానాలు వంటి కఠినమైన చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి రావచ్చు. ప్రవాసాంధ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండండి. మీరు మోసానికి గురికాకూడదు, అలాగే ఎటువంటి అక్రమ కార్యకలాపాల్లోనూ భాగస్వాములు కాకూడదు.

మోసానికి గురైనట్లు అనుమానం వస్తే ఏం చేయాలి?

- ముందుగా మీ Credit Report తీసుకుని మీ పేరుపై ఎలాంటి రుణాలు, క్రెడిట్ కార్డులు లేదా ఇతర క్రెడిట్ సదుపాయాలు ఉన్నాయో పరిశీలించండి.
- మీకు తెలియకుండా రుణం లేదా క్రెడిట్ కార్డు తీసుకున్నట్లు గుర్తిస్తే, సంబంధిత బ్యాంకును వెంటనే సంప్రదించి, ఆ లావాదేవీకి మీకు ఎలాంటి సంబంధం లేదని లిఖితపూర్వకంగా తెలియజేయండి.
- మీ పేరుపై ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో రుణాలు ఉంటే, ప్రతి బ్యాంకుకు విడివిడిగా ఫిర్యాదు చేయండి.
- బ్యాంకు విచారణలో డబ్బు ఎక్కడికి వెళ్లింది, ఎవరు ఉపయోగించారు లేదా ఉపసంహరించారు వంటి అంశాలను పరిశీలించమని కోరండి.
- మీ అనుమతి లేకుండా రుణం తీసుకున్నట్లు తేలితే, సంబంధిత బ్యాంకు నుంచి మీ ఫిర్యాదుపై లిఖితపూర్వక ధృవీకరణ/క్లియరెన్స్ తీసుకోవడం మంచిది.
- ఉద్యోగానికి సంబంధించిన సమస్యలు ఉంటే UAEలోని MOHRE (Ministry of Human Resources and Emiratisation) ద్వారా కార్మిక ఫిర్యాదు నమోదు చేయవచ్చు. ముఖ్యంగా యజమాని అందుబాటులో లేకపోవడం, ఉద్యోగ ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరించడం లేదా పాస్‌పోర్ట్ విషయంలో సమస్యలు ఉంటే అధికారిక మార్గంలో ఫిర్యాదు చేయాలి.

భారత్‌కు తిరిగి రావాలనుకుంటే?

పాస్‌పోర్ట్ యజమాని/ఎంప్లాయర్ వద్ద ఉండిపోయినా లేదా పోయినా, స్వయంగా పరిస్థితిని ఎదుర్కొనే ప్రయత్నం చేయకుండా ముందుగా UAEలోని స్థానిక పోలీసు అధికారులు మరియు భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్‌ను సంప్రదించండి. పాస్‌పోర్ట్ పోయినట్లయితే లేదా అందుబాటులో లేకపోతే, అవసరమైన పోలీసు ఫిర్యాదు చేయండి. పోలీసు ఫిర్యాదు/రిపోర్ట్, Emirates ID, పాస్‌పోర్ట్ కాపీ మరియు ఇతర అందుబాటులో ఉన్న పత్రాలను సిద్ధంగా ఉంచుకోండి. భారత రాయబార కార్యాలయం లేదా సంబంధిత కాన్సులేట్‌ను సంప్రదించి, భారత్‌కు తిరిగి రావడానికి అవసరమైన Emergency Certificate (EC) లేదా ఇతర ప్రయాణ పత్రం గురించి అధికారుల సలహా తీసుకోండి. ప్రయాణానికి ముందు మీపై ఏదైనా Travel Ban, కేసు లేదా ఇతర చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత UAE అధికారుల ద్వారా నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం.

ప్రవాసాంధ్రులకు ముఖ్యమైన సూచనలు

పాస్‌పోర్ట్, Emirates ID, బ్యాంకు ఖాతా వివరాలు, OTPలు, PINలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లు, బయోమెట్రిక్ సమాచారం వంటి సున్నితమైన వివరాలను ఎవరితోనైనా నిర్లక్ష్యంగా పంచుకోవద్దు. ఉద్యోగం కోసం UAEకి వెళ్లే ముందు ఏజెంట్ నిజమైనవాడా? ఉద్యోగ ఒప్పందం ఏమిటి? జీతం ఎంత? వీసా ఏ రకమైనది? యజమాని ఎవరు? వసతి, ఆహారం నిజంగా ఉచితమా? వంటి వివరాలను ధృవీకరించుకోండి. మోసానికి గురైనట్లు అనిపిస్తే ఆలస్యం చేయకుండా సంబంధిత UAE అధికారులను, భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్‌ను మరియు APNRTSను సంప్రదించి తగిన సలహా, సహాయం పొందండి.

ఆంధ్రప్రదేశ్‌లో భూమి/ఇల్లు కొనాలనుకుంటున్నారా?

» అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

విదేశాల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్‌లో సొంత భూమి లేదా ఇల్లు కొనుక్కోవాలని ప్రతి ప్రవాసాంధ్రుడు కోరుకుంటాడు. కుటుంబ సభ్యులకు దూరంగా ఎంతో కష్టపడి ఉద్యోగం చేస్తూ ఆ ఆదాయంతో ఆస్తి సమకూర్చుకోవాలని ఆశపడుతుంటారు. అయితే ఎటువంటి ఆస్తి కొనుగోలు చేసే ముందు అయినా ఈ జాగ్రతలు తీసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో ప్రవాసాంధ్రులు తొందరపడి అడ్వాన్స్ చెల్లించకూడదు. విదేశాల్లో ఉండటం వల్ల ఆస్తిని స్వయంగా పరిశీలించడం, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడం, పాత రికార్డులను పరిశీలించడం వంటి పనులు కష్టమవుతాయి. ఈ పరిస్థితిని కొందరు మధ్యవర్తులు లేదా మోసగాళ్లు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అందువల్ల "బ్రోకర్ చెప్పాడు", "బంధువు చూసుకున్నారు", "పత్రాలన్నీ బాగున్నాయి" అనే మాటలపై మాత్రమే ఆధారపడకుండా, కొనుగోలుకు ముందు ఆస్తికి సంబంధించిన పత్రాలు మరియు ప్రభుత్వ రికార్డులను స్వతంత్రంగా పరిశీలించడం చాలా ముఖ్యం.

NRI ఏ ఆస్తిని కొనవచ్చు?

భారతదేశంలో NRIలు సాధారణంగా Residential Property లేదా Commercial Property కొనుగోలు చేయవచ్చు. అయితే Agricultural Land, Plantation Property, Farm House కొనుగోలుకు ప్రత్యేక FEMA/RBI నిబంధనలు వర్తిస్తాయి. కాబట్టి వ్యవసాయ భూమి కొనుగోలు చేసే ముందు సంబంధిత నిబంధనలు, అర్హతలు మరియు అవసరమైన అనుమతులను న్యాయ నిపుణుల ద్వారా నిర్ధారించుకోవాలి. ఆస్తి కొనుగోలులో

FEMA/RBI నిబంధనలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న భూ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ప్లానింగ్ నిబంధనలను కూడా పరిశీలించాలి.

ముందుగా యజమాని హక్కును నిర్ధారించుకోండి

మీరు భూమి కొనుగోలు చేయబోయే వ్యక్తి నిజంగా ఆ ఆస్తికి చట్టబద్ధమైన యజమానా అనే విషయాన్ని నిర్ధారించుకోవాలి. Sale Deedతో పాటు పాత Link Documents, Revenue Records, Pattadar వివరాలు, Adangal/1-B/ROR, వారసత్వం, Partition, Gift లేదా Settlement వంటి పత్రాలను పరిశీలించాలి. ప్రస్తుత యజమాని పేరుతో పాస్‌బుక్ ఉందని మాత్రమే పూర్తి యాజమాన్య హక్కు ఉందని భావించకూడదు. ఆస్తి గతంలో ఎవరి నుంచి ఎవరికీ బదిలీ అయిందో చూపించే Ownership Chainను పరిశీలించడం అవసరం. అవసరమైతే అనుభవం ఉన్న Property Lawyer ద్వారా Title Search మరియు Legal Opinion తీసుకోవడం మంచిది.

EC మరియు Revenue Records పరిశీలించండి

Encumbrance Certificate (EC) ద్వారా ఆస్తిపై నమోదైన గత లావాదేవీలు, తనఖాలు లేదా ఇతర నమోదిత భారాల గురించి తెలుసుకోవచ్చు. అయితే EC క్లియర్‌గా ఉండటం మాత్రమే ఆస్తి అన్ని విధాలా వివాదరహితం అని నిర్ధారించదు. అందువల్ల ECతో పాటు Revenue Records, Title Documents మరియు Litigation Status కూడా పరిశీలించాలి. ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్న MeeBhoomi వంటి అధికారిక రికార్డుల ద్వారా Adangal, 1-B/ROR, పట్టాదారు వివరాలు, Survey Number, Extent, Land Classification వంటి సమాచారాన్ని cross-check చేయాలి. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల నుంచి Certified Copies పొందడం మంచిది.

Survey Number, విస్తీర్ణం, సరిహద్దులు సరిపోల్చండి

డాక్యుమెంట్లలో ఉన్న Survey Number, Sub-Division Number, విస్తీర్ణం, నాలుగు వైపుల సరిహద్దులు వాస్తవ స్థలంతో సరిపోతున్నాయా పరిశీలించాలి. పత్రాల్లో 2 ఎకరాలు ఉంటే వాస్తవంగా కూడా అదే విస్తీర్ణం ఉందా, సరిహద్దులు మారాయా, పక్క భూములతో ఏమైనా తేడా ఉందా వంటి అంశాలను చూడాలి. అవసరమైతే అధికారిక Survey/Demarcation చేయించుకోవచ్చు.

22-A / Prohibited Property Status తప్పక పరిశీలించండి

కొన్ని ఆస్తులు చట్టపరమైన కారణాల వల్ల నిషేధిత లేదా ప్రతిబంధిత ఆస్తుల జాబితాలో ఉండవచ్చు. Government Land, Assigned Land, Endowment/Wakf సంబంధిత ఆస్తులు, కోర్టు ఆంక్షలు లేదా ఇతర చట్టపరమైన పరిమితులు ఉన్న భూముల విషయంలో ప్రత్యేక జాగ్రత్త అవసరం. కాబట్టి "రిజిస్ట్రేషన్ అవుతోంది కాబట్టి భూమి సురక్షితం" అని భావించకుండా, రిజిస్ట్రేషన్‌కు ముందే సంబంధిత అధికారిక రికార్డుల ద్వారా ఆస్తి స్థితిని నిర్ధారించుకోవాలి.

Land Classification మరియు Layout Approval

మీరు కొనుగోలు చేస్తున్నది Agricultural Land, Residential Plot లేదా Commercial Property అనే విషయం స్పష్టంగా తెలుసుకోవాలి. వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు ఉపయోగించాలనుకుంటే వర్తించే land-use permissions, conversion requirements మరియు స్థానిక నిబంధనలను పరిశీలించాలి. Plot కొనుగోలు చేసేటప్పుడు Layout Approval ఉందా లేదా కూడా నిర్ధారించుకోవాలి. అనుమతి లేని layoutలో ప్లాట్ కొనుగోలు చేస్తే భవిష్యత్తులో Building Permission, Loan, Resale లేదా Development విషయంలో సమస్యలు

రావచ్చు.

కోర్టు కేసులు మరియు కుటుంబ వివాదాలు

ఆస్తిపై Civil Suit, Property Dispute, Partition Case, Stay Order లేదా Inheritance Dispute వంటి సమస్యలు ఉన్నాయా తెలుసుకోవాలి. "కేసు ఉంది కానీ త్వరలో ముగుస్తుంది" అనే మాటలను మాత్రమే నమ్మి డబ్బు చెల్లించకూడదు. ఆస్తి పత్రాలను Property Lawyerకు చూపించి Litigation Check మరియు Legal Opinion తీసుకోవడం మంచిది.

ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు చేసేటప్పుడు

ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసేటప్పుడు Approved Building Plan, Layout Approval, Building Permission, Completion/Occupancy Certificate (వర్తించినప్పుడు), Property Tax, Electricity/Water/Sewerage Dues, Maintenance Dues, Parking Rights, Undivided Share of Land (UDS) మరియు Builder/Seller Title Documents పరిశీలించాలి. "Ready to occupy" అని చెప్పడం మాత్రమే సరిపోదు; అవసరమైన అనుమతులు మరియు పత్రాలను స్వతంత్రంగా నిర్ధారించుకోవాలి.

Power of Attorney విషయంలో జాగ్రత్త

విదేశాల్లో ఉండే NRIలు తమ తరపున భారత్‌లో వ్యవహరించేందుకు Power of Attorney (PoA) ఇవ్వవచ్చు. అయితే PoAలో అవసరమైన అధికారాలను మాత్రమే స్పష్టంగా పేర్కొనడం మంచిది. ఆస్తి విక్రయం, డబ్బు స్వీకరణ వంటి విస్తృత అధికారాలను ఇవ్వాల్సి వస్తే మరింత జాగ్రత్త అవసరం. PoA తయారీ, అమలు, authentication మరియు registrationకు సంబంధించిన ప్రస్తుత చట్టపరమైన అవసరాలను న్యాయ నిపుణుడి ద్వారా నిర్ధారించుకోవాలి.

చెల్లింపులు బ్యాంకింగ్ మార్గంలోనే చేయండి

NRIలు ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు వర్తించే FEMA/RBI నిబంధనలకు అనుగుణంగా చెల్లింపులు చేయాలి. పెద్ద మొత్తంలో నగదు చెల్లించకుండా, అనుమతించబడిన బ్యాంకింగ్ మార్గాలను ఉపయోగించాలి. ప్రతి చెల్లింపుకు రసీదు మరియు ఇతర documentary proof భద్రపరచాలి. "ముందు అడ్వాన్స్ ఇవ్వండి, తరువాత పత్రాలు చూపిస్తాం" అనే పరిస్థితిలో తొందరపడకండి.

అడ్వాన్స్ చెల్లించే ముందు

ఆస్తి కొనుగోలుకు ముందు Title Check, Link Documents, EC, Revenue Records, Land Classification, 22-A/Prohibited Status, Survey, Litigation Check, Layout/Building Approvals, NRI/FEMA eligibility మరియు Legal Opinion వంటి ముఖ్యమైన అంశాలను పరిశీలించిన తర్వాతే పెద్ద మొత్తంలో అడ్వాన్స్ చెల్లించడం మంచిది. బ్రోకర్ లేదా మధ్యవర్తి ఒత్తిడి కారణంగా తొందరపడి నిర్ణయం తీసుకోకూడదు.

కొనుగోలు తర్వాత పత్రాలను భద్రపరచండి

ఆస్తి కొనుగోలు పూర్తయిన తర్వాత Sale Deed, Link Documents, EC, Adangal/1-B/ROR, Pattadar-related Records, Survey/FMB Records, Layout Approval, Building Permission, Completion/Occupancy Certificate, Property Tax Receipts, Payment Proofs, Registration Documents మరియు PoA వంటి వర్తించే పత్రాల Original/Certified/Digital Copiesను భద్రంగా ఉంచుకోవాలి.

నెదర్లాండ్స్

చిన్న దేశం, పెద్ద అవకాశాలు-ప్రవాసాంధ్రుల కోసం ఒక పరిచయం

సముద్ర మట్టానికి దిగువన ఉన్న భూమిని కాపాడుకుంటూ, దానిపైనే ప్రపంచ స్థాయి ఆర్థిక వ్యవస్థను నిర్మించుకున్న దేశం నెదర్లాండ్స్. విస్తీర్ణంలో ఇది ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు నాలుగో వంతు మాత్రమే. జనాభా సుమారు కోటీ ఎనభై లక్షలు. అయినా వ్యవసాయ ఎగుమతుల్లో ప్రపంచంలో రెండో స్థానం, సెమీకండక్టర్ పరికరాల తయారీలో అగ్రస్థానం ఈ చిన్న దేశానిదే. "ఉన్నదాన్ని బాగా వాడుకోవడం" అనే డచ్ ఆలోచనా విధానం ఇక్కడి ప్రతీ రహదారిలో, ప్రతి కాలువలో కనిపిస్తుంది. ఆమ్‌స్టర్‌డ్యామ్ రాజధాని. ప్రభుత్వ కార్యాలయాలు, అంతర్జాతీయ న్యాయస్థానాలు ఉన్నది ద హేగ్‌లో. యూరప్‌లోనే అతి పెద్ద ఓడరేవు రోటర్‌డ్యామ్. హైటెక్ పరిశ్రమకు కేంద్రమైన బ్రెయిన్‌పోర్ట్ ప్రాంతం ఐండ్‌హోవెన్. అధికార భాష డచ్ అయినా, దాదాపు అందరూ ఇంగ్లీషు మాట్లాడతారు. కొత్తగా వచ్చిన భారతీయులకు ఇది పెద్ద ఊరట. ఇక్కడి భారతీయ, తెలుగు సమాజం, భారత రాయబార కార్యాలయ అంచనా ప్రకారం నెదర్లాండ్స్‌లో సుమారు 2.4 లక్షల మంది భారతీయ మూలాలు కలిగినవారు ఉన్నారు. వీరిలో దాదాపు 150 ఏళ్ల క్రితం సురినామ్ మీదుగా వచ్చి స్థిరపడిన హిందుస్తానీ–సురినామీ సమాజం పెద్ద భాగం. వారిలో పార్లమెంటు సభ్యులు, ద హేగ్ నగర ఉప మేయర్లు కూడా ఉన్నారు. ఇటీవలి కాలంలో ఉద్యోగాల కోసం వచ్చినవారి సంఖ్య వేగంగా పెరిగింది. డచ్ గణాంక సంస్థ (CBS) ప్రకారం 2024 జనవరి నాటికి భారతీయ మూలాలున్న నివాసితులు సుమారు 89,000 మంది. వారిలో 74,000 మంది

భారతదేశంలో పుట్టినవారు. పదేళ్లలో ఈ సంఖ్య 27,000 పెరిగింది. ముఖ్యమైన మార్పు ఒకటి ఉంది. గతంలో భారతీయులు ఈ దేశానికి వచ్చి కొన్నేళ్లకే తిరిగి వెళ్ళిపోయేవారు. ఇప్పుడు ఇక్కడే స్థిరపడుతున్నారు. అమ్స్టెల్వీన్, ఐండ్హోవెన్, రాన్స్టాడ్ ప్రాంతాల్లో భారతీయ కుటుంబాలు ఎక్కువ. తెలుగువారి సంఖ్య కూడా ఏటా పెరుగుతోంది. కొత్తగా వచ్చినవారికి ఇళ్ళు వెతకడం నుంచి పాఠశాలల్లో పిల్లల ప్రవేశం వరకు సహాయం చేసే స్నేహపూర్వక వాతావరణం ఇక్కడ ఉంది. తెలుగు సంఘాల సేవలు నెదర్లాండ్స్లో మన సమాజాన్ని ఒక్కటిగా నిలబెడుతున్నవి రెండు అధికారికంగా నమోదైన, లాభాపేక్ష లేని తెలుగు సంఘాలు. రెండూ డచ్ చట్ట ప్రకారం "స్టిచ్టింగ్" (ఫౌండేషన్) హోదాతో నడుస్తున్నాయి. రెండూ పూర్తిగా స్వచ్ఛంద సేవకుల కృషితో నడుస్తున్నాయి. తెలుగు అసోసియేషన్ నెదర్లాండ్స్ (TANE) స్టిచ్టింగ్ తెలుగు అసోసియేషన్, నెదర్లాండ్స్ (KVK నం. 61074543), 2017లో ఆమ్స్టెల్వీన్లో ఏర్పడిన స్టిచ్టింగ్ నెదర్లాండ్స్ తెలుగు కమ్యూనిటీ (NLTC) (KVK నం. 67812988) ఇక్కడి తెలుగువారు కలిసి, పరిచయాలు పెంచుకుని, పండుగలు జరుపుకోవడానికి ఒక వేదికగా నిలిచాయి. ఇది రాజకీయేతర, లాభాపేక్ష రహిత సంస్థ. మన బడి పిల్లలకు తెలుగు భాషా తరగతులు. తర్వాతి తరానికి భాషను అందించడమే లక్ష్యం. ఈ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు పండుగలు, సాంస్కృతిక ఉత్సవాలు, బాలాజీ కళ్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, క్రీడా దినోత్సవం (Sports Day), సామాజిక సేవా కార్యక్రమాలు, విరాళ సేకరణలు, తెలుగు కళాకారులను ఆహ్వానించి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, కొత్తగా వచ్చినవారికి ఆచరణాత్మక సహాయం వంటి విషయాలలో కలసి పని చేస్తున్నాయి., TANE వెబ్సైట్: manatane.org, ఫేస్బుక్: facebook.com/tanetherlands; NLTC వెబ్సైట్: nltelugucommunity.org ఫేస్బుక్: facebook.com/NLTeluguCommunity

కోవిడ్ కష్ట కాలంలో రెండు సంఘాలు ఉమ్మడి కృషి చేశాయి. ఇది మన సంఘాల చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే అధ్యాయం. కోవిడ్ మహమ్మారి

కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయిన సమయంలో ఎంతోమంది తెలుగువారు నెదర్లాండ్స్‌లో చిక్కుకుపోయారు. కొందరు వీసా గడువు ముగిసి పోయినవారు, కొందరు ఉద్యోగాలు కోల్పోయినవారు, మరికొందరు ఇంట్లో పెద్దవారి అనారోగ్యం, మరణం వంటి కుటుంబ ఆపదల వల్ల తక్షణమే భారతదేశం చేరుకోవలసినవారు ఇలాంటి వారందరికీ TANE, NLTC రెండూ కలిసి, ద హేగ్‌లోని భారత రాయబార కార్యాలయ సహకారంతో, ఇతర ఐరోపా దేశాల్లోని తెలుగు సంఘాలతో సమన్వయం చేసుకుని ఒక ప్రత్యేక ఛార్టర్డ్ విమానాన్ని ఏర్పాటు చేశాయి. దీని ద్వారా 250 మందికి పైగా స్వదేశానికి చేరుకోగలిగారు. ఇది కేవలం ఒక విమానం ఏర్పాటు కాదు. ప్రయాణికుల జాబితా తయారీ, పత్రాల పరిశీలన, రాయబార కార్యాలయంతో, ఇరు దేశాల అధికారులతో సంప్రదింపులు, ఖర్చుల నిర్వహణ – ఇవన్నీ రాత్రింబవళ్లు స్వచ్ఛందంగా పనిచేసిన వాలంటీర్ల శ్రమ ఫలితం. అవసరం వచ్చినప్పుడు మన తెలుగు సమాజం ఎలా ఒక్కటవుతుందో చెప్పడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ లేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ – రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన తెలుగువారందరినీ కలుపుకుని ముందుకు సాగుతున్నాయి. కొత్తగా నెదర్లాండ్స్ వస్తున్నవారు ఈ సంఘాలతో అనుసంధానం కావడం ఎంతో మేలు చేస్తుంది.

మెరుగైన విద్యా అవకాశాలు

చదువుకోవాలనుకునే విద్యార్థులకు నెదర్లాండ్స్ ఐరోపాలో ఇంగ్లీషు మాధ్యమంలో అత్యధిక కోర్సులు అందించే దేశాల్లో ఒకటి. డెల్ఫ్ట్, ఐండ్హోవెన్, ట్వెంటే సాంకేతిక విశ్వవిద్యాలయాలు, ఆమ్స్టర్డామ్, ఉట్రెక్ట్, లైడెన్, గ్రోనింగెన్, వాగెనింగెన్ విశ్వవిద్యాలయాలు ప్రపంచ ర్యాంకింగ్ లో మంచి స్థానంలో ఉన్నాయి. ఫీజులు కోర్సును బట్టి, విశ్వవిద్యాలయాన్ని బట్టి ఇది మారుతుంది. చదువు తర్వాత ఓరియంటేషన్ ఇయర్. ఇది మన విద్యార్థులకు అత్యంత విలువైన అవకాశం. డచ్ విశ్వవిద్యాలయంలో పట్టా పొందినవారు, లేదా ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో చదివినవారు, పట్టా పొందిన మూడేళ్లలోపు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కాలంలో ఉద్యోగం వెతుక్కోవడానికి, ఏ ఉద్యోగమైనా చేయడానికి యజమానికి ప్రత్యేక వర్క్ పర్మిట్ అవసరం లేదు. అంటే కంపెనీలకు మిమ్మల్ని నియమించుకోవడం సులభం అవుతుంది. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు నెదర్లాండ్స్లో నైపుణ్యం ఉన్న విదేశీ ఉద్యోగులకు "హైలీ స్కిల్డ్ మైగ్రెంట్" (kennismigrant) విధానం ఉంది. గుర్తింపు పొందిన కంపెనీ ఉద్యోగం ఇస్తే, ప్రక్రియ చాలా వేగంగా పూర్తవుతుంది. సెమీకండక్టర్లు, హైటెక్ తయారీ, ఐటీ, డేటా, కృత్రిమ మేధ, ఆరోగ్య సాంకేతికత, లాజిస్టిక్స్, వ్యవసాయ సాంకేతికత, ఇంధనం.2026 మార్చిలో ఐండ్హోవెన్ నగర మండలి ASMLసంస్థ కొత్త క్యాంపస్కు తుది అనుమతి ఇచ్చింది. ఈ విస్తరణద్వారా సుమారు 20,000 ఉద్యోగాలు, వాటికి అనుబంధంగా సరఫరా పరిశ్రమలో మరెన్నో ఉద్యోగాలు రానున్నాయి.నిర్మాణం 2026 వేసవి నాటికి మొదలై, మొదటి ఉద్యోగులు 2028 ప్రారంభంలో పని మొదలుపెడతారని అంచనా.బ్రెయిన్పోర్ట్ ప్రాంతంలో మన ఇంజనీర్లకు ఇది గొప్ప అవకాశం. పన్ను విషయంలో విదేశాల నుంచి వచ్చిన ఉద్యోగులకు ఇప్పటివరకు ఇస్తున్న "30 శాతంరూలింగ్" 2027 జనవరి 1 నుంచి 27 శాతానికి తగ్గనుంది. జీతం ప్రమాణాలు కూడా పెరుగుతాయి. 2024 జనవరికి

ముందే ఈ సదుపాయం పొందినవారికి పాత నిబంధనలే వర్తిస్తాయి. కొత్తగా వచ్చేవారు దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్థికప్రణాళిక వేసుకోవడం మంచిది.మన తెలుగువారి వైభవంఇక్కడ మన తెలుగువారు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఇంజనీర్లుగా, ఆర్కిటెక్టులుగా, ప్రాజెక్ట్ నాయకులుగా,పరిశోధకులుగా పని చేస్తున్నారు. కొందరు సొంత కంపెనీలు స్థాపించి డచ్ యువతకు ఉపాధి కల్పిస్తున్నారు.విశ్వవిద్యాలయాల్లో మన విద్యార్థులు పరిశోధనలో ముందుంటున్నారు.

చూడదగిన ప్రదేశాలు

వీటన్నిటినీ మించి గర్వకారణమైన విషయం ఒకటి ఉంది. ఇక్కడ స్థిరపడిన తెలుగు కుటుంబాలు తమ పిల్లలకుభాషను, పండుగలను, విలువలను అందిస్తూనే, డచ్ సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకున్నాయి. రెండుసంస్కృతులనూ కలుపుకుని జీవించడం ఎలాగో మన సమాజం చూపిస్తోంది. చూడువలుసిన ప్రదేశాలుకూకెన్ హోఫ్: ప్రపంచంలోనే అతి పెద్ద పూల తోట. మార్చి మధ్య నుంచి మే మధ్య వరకు మాత్రమే తెరిచి ఉంటుంది. లక్షలాది తులిప్ పూలు కళ్ళు తిప్పుకోనివ్వవు.

కిండుర్ డైక్: యునెస్కో వారసత్వ కట్టడాలైన 19 పురాతన గాలిమరలు. డచ్ జల నిర్వహణ నైపుణ్యానికి ప్రతీక.

జాన్సేస్కాన్స్: పచ్చని పొలాల మధ్య చెక్క ఇళ్ళు, జున్ను తయారీ, చెక్క చెప్పుల తయారీ చూడవచ్చు.

గీథూర్న్: రహదారులు లేని గ్రామం. పడవలే ప్రయాణ సాధనం. "నెదర్లాండ్స్ వెనిస్" అని పిలుస్తారు.

ఆమ్ స్టర్ డ్యామ్: యునెస్కో గుర్తింపు పొందిన కాలువల వలయం, రిక్స్మ్యూజియం, వాన్గో మ్యూజియం, ఆన్ ఫ్రాంక్ఇల్లు.

డెల్ఫ్ట్, హార్లెమ్, ఉట్రెక్ట్: ప్రశాంతమైన పాత నగరాలు. ఒక రోజు ప్రయాణానికి అనువైనవి.

కింగ్స్ డే: దేశమంతా నారింజ రంగులో మునిగిపోయే జాతీయ పండుగ. ఒక్కసారైనా చూడవలసిన అనుభవం. రైలు వ్యవస్థ చక్కగా ఉంది. OV-chipkaart కార్డుతో దేశమంతా తిరగవచ్చు. సైకిల్ ఇక్కడ ప్రధాన ప్రయాణ సాధనం. దేశంలో మనుషుల కంటే సైకిళ్ళే ఎక్కువ. ఎవరికైనా ఇబ్బంది వచ్చినా, సలహా కావాలన్నా, కొత్తగా వచ్చినవిద్యార్థులకు మార్గదర్శకత్వం అవసరమైనా నిస్సంకోచంగా సంప్రదించండి. ఇక్కడ ఇప్పటికే చక్కగా పనిచేస్తున్న TANE, NLTC సంఘాలతో కలిసి పనిచేయడమే మా విధానం. ఈ సంఘాలు ఏళ్లతరబడి మన సమాజాన్ని నిలబెట్టాయి. APNRT కోఆర్డినేటర్ బాధ్యత వాటికి ప్రత్యామ్నాయం కాదు, అదనపు తోడ్పాటు మాత్రమే. మరిన్ని వివరాలకు: https://apnrts.ap.gov.in/ సంప్రదించండి.

ఈ దేశం మనకు నేర్పే పాఠం ఒకటే. వనరులు తక్కువైనా, ప్రణాళిక, క్రమశిక్షణ, సమష్టి కృషి ఉంటే ప్రపంచంలో మన తెలుగువారు ముందు నిలబడవచ్చు.

- శ్రీని ఇప్పిలి.
కంట్రీ కోఆర్డినేటర్, నెదర్లాండ్స్

ఆరోగ్యమే మహాభాగ్యం

» గ్రేట్ బ్రిటన్‌లో 5 కిలోమీటర్ల పార్క్ రన్స్: ప్రతి శనివారం నవ్వుతో మొదలయ్యే ఆరోగ్య వేడుక

సమయం శనివారం ఉదయం 8.30 గంటలు గ్రేట్ బ్రిటన్‌లో పబ్లిక్ పార్క్, ఒక్కొక్కరుగా ప్రజలు చేరుకుంటున్నారు. క్రొత్తగా ఆ దృశ్యం చూస్తున్న వారికి అక్కడ ఏమి జరుగుతుందో అర్థం కాదు. అక్కడ చెప్పుకోదగిన ఏర్పాట్లు లేవు. అడుగుపెడితే చిన్న జాతరలా సందడి కనిపిస్తుంది. బజ్జీలు, పకోడీలు, టీ దుకాణాలు ఏమీ లేవు. వారు చేరుకుంటుంది సరదాగా గడపడానికి కాదు. ఏ గొప్ప వ్యక్తి లేదా రాజకీయ నాయకుడి ప్రసంగం వినేందుకు కాదు. ఆరోగ్యం కోసం వారి తపన. అందరూ 5 కిలోమీటర్లు పరుగెత్తడానికి లేదా నడవడానికి సిద్ధంగా ఉంటారు. వీటినే ఇక్కడ పార్క్ రన్స్ అంటారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించే సాఫ్ట్‌వేర్‌ను వైటాలిటీ అనే ఇన్సూరెన్స్ సంస్థ నడుపుతుంది. వారాంతాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా ప్రారంభించే బ్రిటిష్ పద్ధతి ఇదే. పూర్తిగా ఉచితంగా జరిగే ఈ కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చు. మొత్తం కార్యక్రమాన్ని స్వచ్ఛంద సేవకులు నిర్వహిస్తారు. ఇది పోటీ కాదు, పందెం కూడా కాదు – "మనమంతా కలిసి ఆరోగ్యంగా ఉండాలి" అనే చిన్న సమూహ వేడుక.

వర్షం పడినా, గాలి బలంగా ఉన్నా, చలికి ఎముకలు బిగుసుతున్నా కూడా బ్రిటిష్ ప్రజలు కచ్చితంగా 9 గంటలకు పార్క్ రన్ ప్రారంభిస్తారు. పరుగెత్తేవారు, నడిచేవారు, చిన్నారులను తోసే బండి తీసుకుని వచ్చే

తల్లులు, వర్షపు కోటు వేసుకుని టిప్‌టాప్‌గా వచ్చే కుక్కలు వాటి యజమానులతో కలిసి, అందరూ ఒకే మార్గంలో, ఒకే ఉత్సాహంతో సాగుతారు.

స్వచ్ఛంద సేవకులు చప్పట్లు కొడుతూ, ప్రోత్సహిస్తూ, ఫోటోలు తీస్తూ "ముందుకు సాగండి!" అని చెబుతారు. అది వింటే ఇంకో 500 మీటర్లు నడవాలనిపిస్తుంది. చివరికి మీ గుర్తింపు చిహ్నం (బార్‌కోడ్) స్కాన్ చేసి, మీ పరుగు సమయం కూడా చెబుతారు. మీరు మొదట ముగించినా, చివర ముగించినా... అందరికీ ఒకే చిరునవ్వు, ఒకే చప్పట్లు.

ఈ పార్క్ రన్స్‌లో చిన్న చిన్న సరదా సన్నివేశాలు కూడా ఉంటాయి. ఒక చేత్తో పిల్లల స్ట్రోలర్‌ను తోస్తూ కుక్కను కూడా తీసుకుని పరుగెత్తడం, చారిటీ కోసం రంగురంగుల దుస్తులు వేసుకుని రావడం, అవగాహన కార్యక్రమాల కోసం ఫన్నీ గెటప్‌లు ధరించడం, "ఈ రోజు సులభంగా చేస్తా" అని చెప్పి ఉసేన్ బోల్ట్‌లా పరుగెత్తేయడం. ఇవన్నీ బ్రిటిష్ సంస్కృతికి చిన్న చిన్న అందమైన ఉదాహరణలు.

Chaithanya, ఇదిగో మీ పాఠ్యాన్ని పూర్తిగా శుభ్రపరచి, ఇంగ్లీష్ పదాలను తెలుగు పదాలతో మార్చి, అర్థం అలాగే ఉంచి, సహజమైన తెలుగు ప్రవాహంలో రాసిన అప్డేట్ వెర్షన్:

ఈ పార్క్ రన్స్ ఇప్పుడు ఒక భారీ ఆరోగ్య ఉద్యమంగా మారాయి. దాదాపు 900 పార్కుల్లో 1,395 కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి వారం సుమారు 2.45 లక్షల మంది పాల్గొంటున్నారు. ప్రత్యేక రోజుల్లో ఒకేసారి 14,000 మంది నడిచిన రికార్డులు కూడా నమోదయ్యాయి. ఇప్పటివరకు మొత్తం 73 మిలియన్ (730 లక్షలు) ముగింపులు నమోదయ్యాయి. ప్రపంచంలోనే అతిపెద్ద, ఉచిత, సమూహ ఆధారిత ఆరోగ్య కార్యక్రమాల్లో ఇది ఒకటి. ఇంట్లో కూర్చొని నెట్‌ఫ్లిక్స్ లేదా అమెజాన్ ప్రైమ్ చూడటం మొదలయ్యేలోపే బయటికి తీసుకెళ్లి, వారాంతానికి మంచి ప్రారంభం ఇస్తుంది.

ప్రతి శనివారం ఉదయం 9 గంటలకు బ్రిటన్ పార్కులు ఒక విషయం చెబుతున్నాయి – "నవ్వుతో 5 కిలోమీటర్లు ముగించి, వారాంతం ప్రారంభించమని!"

గ్రేట్ బ్రిటన్‌కి వచ్చిన తర్వాత నేను కూడా అప్పుడప్పుడూ ఈ పార్క్ రన్స్‌లో పాల్గొంటుంటాను. కొత్త ప్రదేశాలకు వెళ్లినా, కొంచెం పరుగెత్తి అక్కడి ప్రదేశాలను చూడటం అలవాటైపోయింది. ఏ దేశంలో ఉన్నా మనసు మాత్రం చిన్నతనంలో పెరిగిన ప్రదేశాలకే వెళ్లిపోతుంది. ఇలాంటి కార్యక్రమాలు మన దగ్గర కూడా ఉంటే ఎంత బాగుండేదో అనిపిస్తుంది.

- చైతన్య చింతగుంపల
UK– coordinator

నార్వే క్యాబిన్ సంస్కృతి
ప్రకృతి, కుటుంబం, ప్రశాంతత

» నగర జీవితానికి దూరంగా... ప్రకృతి ఒడిలో కుటుంబంతో గడిపే నార్వేజియన్ జీవన విధానం

» ప్రకృతి ఒడిలో ఒక కల లాంటి క్యాబిన్ దృశ్యం

సంప్రదాయానికి ఆధునికత తోడైన క్యాబిన్ లోగిలి

9–5 ఉద్యోగ జీవితం నుంచి ప్రకృతిలోకి ఒక విరామం

మంచుతో కప్పబడిన పర్వతాల నీడలో, నిశ్శబ్దంగా పరుచుకున్న సరస్సు ఒడ్డున, పైన్ చెట్ల వరుసల మధ్య దాగిన ఒక చిన్న చెక్క ఇల్లు – నార్వే జీవితంలో ఇది కేవలం ఒక భవనం కాదు, ఒక భావోద్వేగం. వారానికి ఐదు రోజులు నగర జీవితంలో పరుగులు తీసే నార్వేజియన్లు, శుక్రవారం సాయంత్రం అయ్యేసరికి కారులో బ్యాగులు సర్దుకుని అడవుల వైపు, పర్వతాల వైపు బయలుదేరతారు. వారు వెళ్లేది ఒక సెలవుల రిసార్ట్‌కు కాదు – వారి స్వంత "క్యాబిన్"కు. నార్వేజియన్ భాషలో Hytte

అని పిలిచే ఈ క్యాబిన్, నార్వే సమాజపు ఆత్మను ప్రతిబింబించే ఒక ప్రత్యేక జీవన విధానం.

క్యాబిన్ అంటే ఏమిటి?

సాధారణ నివాస గృహం రోజువారీ జీవితానికి కేంద్రం అయితే, క్యాబిన్ మనసుకు విశ్రాంతినిచ్చే ఒక ఆశ్రయం. ఇది సాధారణంగా నగరాలకు దూరంగా, ప్రకృతికి దగ్గరగా ఉంటుంది. విద్యుత్తు, ఇంటర్నెట్ వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నా లేకున్నా, క్యాబిన్ లక్ష్యం ఒక్కటే – రోజువారీ ఒత్తిడి నుంచి బయటపడి ప్రకృతితో,

కుటుంబంతో సాన్నిహిత్యం పెంచుకోవడం. నార్వే ప్రజల జీవితంలో క్యాబిన్‌కు ఇల్లు తర్వాత అంతటి ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం సెలవుల్లో బస చేసే స్థలం కాదు, కుటుంబం, ప్రకృతి, స్వావలంబన, మానసిక ప్రశాంతతతో ముడిపడిన ఒక జీవన తత్వం. నార్వే భౌగోళిక స్వరూపమే ఈ సంస్కృతికి పునాది వేసింది. ఇక్కడ విస్తారమైన అడవులు, ఎత్తైన పర్వతాలు, ప్రశాంతమైన సరస్సులు, లోతైన ఫియోర్డ్స్, మంచుతో కప్పబడిన శిఖరాలు నలుమూలలా విస్తరించి ఉంటాయి. నగరాల నుంచి కొద్ది గంటల ప్రయాణంలోనే ఇలాంటి తాకని ప్రకృతి దృశ్యాలు కనిపిస్తాయి. ఈ సహజ సౌందర్యం, తక్కువ జనసాంద్రత, విశాలమైన భూభాగం, ఇవన్నీ కలిసి క్యాబిన్ సంస్కృతికి అనువైన వాతావరణాన్ని సృష్టించాయి. ప్రకృతికి దగ్గరగా జీవించడం నార్వేజియన్ మనస్తత్వంలో లోతుగా పాతుకుపోయిన విలువ – ఇది కేవలం సెలవు వినోదం కాదు, జీవన విధానంలో అంతర్భాగం. గతంలో నార్వేజియన్ కుటుంబాలు తమ చేతులతో నిర్మించుకున్న చిన్న చెక్క గుడిసెలు క్యాబిన్‌లుగా ఉపయోగపడేవి. కాలక్రమేణా ఈ క్యాబిన్లు sauna, ఆధునిక వంటగది, హీటింగ్, విద్యుత్తు, కొన్నిసార్లు ఇంటర్నెట్ సౌకర్యాలతో రూపాంతరం చెందాయి. అయినప్పటికీ చెక్క గోడలు, వెచ్చని fireplace, ప్రకృతితో అనుబంధం వంటి సంప్రదాయ లక్షణాలు మాత్రం చెక్కుచెదరలేదు. ఇది సంప్రదాయం, ఆధునికత రెండూ కలిసిన ఒక అందమైన సమతుల్యతను చూపిస్తుంది – నేటికీ ఎన్నో

కుటుంబాలు తరతరాలుగా వారసత్వంగా వస్తున్న ఒకే క్యాబిన్‌ను కాపాడుకుంటూ, ప్రతి తరం దానికి కొత్త జ్ఞాపకాలను జోడిస్తూ వస్తున్నాయి.

వారమంతా కార్యాలయంలో గడిపే నార్వేజియన్లు వారాంతాల్లో, సెలవుల్లో క్యాబిన్‌కు వెళ్లడం ఒక సహజమైన అలవాటు. నగర జీవితపు రద్దీ, ఉద్యోగ ఒత్తిడి, మొబైల్ ఫోన్ నోటిఫికేషన్ల నుంచి తప్పించుకుని, కుటుంబంతో నాణ్యమైన సమయం గడపడం ఇక్కడి ప్రధాన ఉద్దేశం. hiking, skiing, fishing, బహిరంగ వంటకాలు, పుస్తక పఠనం వంటి కార్యకలాపాలతో రోజులు గడిచిపోతాయి. ఇలా కొన్ని రోజులు ప్రకృతిలో గడిపి తిరిగి వచ్చిన తర్వాత, మనసు తేలికై కొత్త ఉత్సాహంతో తిరిగి ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడతారు. ఈ సమతుల్యత శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని నార్వేజియన్లు నమ్ముతారు.

చాలామంది నార్వేజియన్లు తమ క్యాబిన్‌లో చిన్న చిన్న మరమ్మతులు, నిర్వహణ పనులను స్వయంగా చేసుకుంటారు – చెక్క పనులు, పెయింటింగ్, చిన్న నిర్మాణమార్పులు,పరిసరాలశుభ్రత,మంచుతొలగింపు వంటివి. ఇది కేవలం పురుషులకే పరిమితమైన పని కాదు; మహిళలు కూడా ఈ handyman నైపుణ్యాల్లో సమానంగా చురుగ్గా పాల్గొంటారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు "మన పని మనమే చేసుకోవాలి" అనే స్వావలంబన, బాధ్యత నేర్పించే ఒక అనధికారిక పాఠశాలగా క్యాబిన్ మారుతుంది. సుత్తి పట్టుకోవడం నుంచి కర్రలు కొట్టడం వరకు, ప్రతి పని పిల్లలకు జీవితానికి అవసరమైన practical నైపుణ్యాలను, సమస్యా పరిష్కార దృక్పథాన్ని, ప్రకృతి పట్ల గౌరవాన్ని నేర్పుతుంది.

భారతీయ కుటుంబాలు మరియు రెండవ తరం Indian-Norwegians

నార్వేకు కొత్తగా వచ్చిన భారతీయ కుటుంబాలకు ఈ క్యాబిన్ సంస్కృతి మొదట్లో కొంత కొత్తగా అనిపించవచ్చు. కానీ కాలక్రమేణా చాలామంది ఈ జీవన విధానాన్ని ప్రేమగా స్వీకరిస్తున్నారు – వారాంతపు క్యాబిన్ ప్రయాణాలు, కుటుంబంతో కలిసి బహిరంగ భోజనాలు, ప్రకృతిలో గడిపే సమయం క్రమంగా వారి జీవితంలో భాగమవుతున్నాయి. ముఖ్యంగా నార్వేలో పెరుగుతున్న రెండవ తరం Indian-Norwegian యువత ఈ సంస్కృతిలో సహజంగా భాగమవుతున్నారు. వారు తమ భారతీయ మూలాలను, కుటుంబ విలువలను కొనసాగిస్తూనే, నార్వేజియన్

ప్రకృతి జీవనశైలిని ఆత్మీయంగా అందిపుచ్చుకుంటున్నారు. క్యాబిన్‌లో చెక్క పనులు నేర్చుకోవడం, skiing, hiking, fishing వంటి

కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా వారికి ప్రకృతితో సాన్నిహిత్యం పెరుగుతోంది. ఇది "Indian roots, Norwegian way of life" అనే రెండు సంస్కృతుల అందమైన సమ్మేళనంగా, కొత్త తరానికి ఒక ప్రత్యేకమైన అనుభవంగా మారుతోంది.

నాలుగు ఋతువులు – నాలుగు రకాల క్యాబిన్ అనుభవాలు

వేసవి: పొడవైన పగళ్లు, సరస్సులు, ఫియోర్డ్స్‌లో boating, swimming, fishing, బహిరంగ వంటకాలు – క్యాబిన్ జీవితం అత్యంత ఉత్సాహంగా ఉండే కాలం ఇది. పర్వతాల్లో నడుస్తూ దూరాన కనిపించే ఫియోర్డ్ నీలి రంగు ఈ కాలంలో మరింత మనోహరంగా కనిపిస్తుంది.

శరదృతువు: అడవులు పసుపు, నారింజ, ఎరుపు రంగుల్లో మారిపోతాయి. చల్లని గాలి, ప్రశాంతమైన నిశ్శబ్దం మనసుకు ఒక వింత తృప్తిని ఇస్తాయి.

శీతాకాలం: మంచు దుప్పటిలా కప్పేసిన భూమి, skiing, snow activities, వెచ్చని fireplace ముందు, sauna స్నానం తర్వాత గడిపే cozy సాయంత్రాలు – ఇది క్యాబిన్ జీవితంలో అత్యంత మధురమైన కాలం.

వసంతం: మంచు నెమ్మదిగా కరుగుతూ, ప్రకృతి మళ్లీ ఆకుపచ్చ రంగులోకి మారే పునర్జన్మ కాలం ఇది – క్యాబిన్ చుట్టూ ప్రవహించే కొండ ప్రవాహాలు మళ్లీ చైతన్యంతో నిండిపోతాయి.

ఈ అందమైన జీవన విధానంలో సవాళ్లు కూడా భాగమే. కొన్ని క్యాబిన్లు చాలా remote locationsలో

ఉంటాయి. శీతాకాలంలో భారీగా మంచు కురిసినప్పుడు ప్రయాణం, snow clearing కష్టతరం అవుతాయి. heating, నీటి సరఫరా, విద్యుత్తు వంటి నిర్వహణ సవాళ్లు ఎదురవుతాయి. కొన్ని క్యాబిన్లకు సమీపంలో supermarket కూడా ఉండదు కాబట్టి, ముందుగానే ఆహారం, అవసరమైన వస్తువులు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ సవాళ్లే మనిషిని ప్రకృతిపై మరింత ఆధారపడేలా చేసి, ఈ అనుభవాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తాయి. సరస్సుల్లో fishing, పర్వతాల్లో hiking, అడవుల్లో నడక, skiing, కుటుంబంతో బహిరంగ కార్యకలాపాలు, fireplace చుట్టూ కూర్చుని కబుర్లు చెప్పుకోవడం – busy schedules, digital distractions నుంచి ఇది ఒక నిజమైన విరామం. ప్రకృతిలో గడిపే ప్రతి క్షణం మనసుకు ఒక అరుదైన ప్రశాంతతను ఇస్తుంది, ఇది నగర జీవితంలో దొరకని ఒక అనుభూతి. ఇది కేవలం విశ్రాంతి మాత్రమే కాదు – పని, వ్యక్తిగత జీవితం మధ్య

సమతుల్యతను కాపాడుకునే ఒక జీవన కళ. కొన్ని నార్వేజియన్ కంపెనీలు తమ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా discounted ratesకు క్యాబిన్ సౌకర్యాలను అందిస్తాయి. ఇది ఉద్యోగులు పని ఒత్తిడి నుంచి బయటపడి, తిరిగి కొత్త శక్తితో recharge అవ్వడానికి సహాయపడుతుంది. నార్వే క్యాబిన్ సంస్కృతి గురించి తెలిసిన విదేశీ పర్యాటకులు కూడా క్యాబిన్లను అద్దెకు తీసుకుని ఈ ప్రత్యేక అనుభవాన్ని ఆస్వాదిస్తున్నారు. సాధారణ హోటల్ బసతో పోలిస్తే, క్యాబిన్ అనుభవం స్థానిక జీవనశైలిని మరింత దగ్గరగా తెలుసుకునే అవకాశాన్ని ఇస్తుంది. అయితే remote cabinsకు వెళ్లేవారు వాతావరణం, ప్రయాణ సౌకర్యాలు, ఆహార సరఫరా, ప్రాథమిక భద్రత గురించి ముందుగానే సిద్ధపడటం అవసరం.

ఈ జీవన విధానం మనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పుతుంది – ప్రకృతికి దగ్గరగా జీవించడం, కుటుంబంతో నాణ్యమైన సమయం గడపడం, స్వావలంబన, పిల్లలకు practical నైపుణ్యాలు నేర్పడం, చిన్న పనులను మనమే చేసుకోవడం, పని–వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత, శారీరక చురుకుదనం, డిజిటల్ ప్రపంచం నుంచి విరామం, మరియు అన్నింటికీ మించి – తక్కువలో సంతోషాన్ని కనుగొనడం. క్యాబిన్ అనేది ఒక స్థలం మాత్రమే కాదు — ప్రకృతితో మనిషి అనుబంధాన్ని, కుటుంబంతో గడిపే విలువైన సమయాన్ని, స్వావలంబనను, ప్రశాంతతను మరియు జీవితాన్ని ఆస్వాదించే ఒక అందమైన తత్వాన్ని ప్రతిబింబించే జీవన విధానం.

- Appala Naidu Tarra
APNRT Coordinator, Norway

ఏపీఎన్ఆర్టీ (APNRT) చొరవ:
పోలాండ్ నుంచి వెంకటరమణ మృతదేహాన్ని...

విజయనగరం జిల్లాకు చెందిన భోగి వెంకటరమణ పోలాండ్ దేశానికి జీవనోపాధికోసం 2024 లో వెళ్లారు. అక్కడకు వెళ్ళిన తర్వాత అనారోగ్యానికి గురయ్యారు. వెంకటరమణను కంపెనీ యాజమాన్యం హాస్పిటల్‌లో చేర్చింది. అయితే అతనిని చూసుకోవడానికి అక్కడ తోడుగా కుటుంబసభ్యులు ఎవరూ లేరు. వారి భార్య ఊదర భారతీ లక్ష్మి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్ ఆర్ ఐ సాధికారిత సంబంధాల శాఖా మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ ను సంప్రదించారు. వారిని పోలాండ్ దేశానికి పంపడానికి అవసరమైన వీసా మరియు పాస్‌పోర్ట్ పొందటానికి కావలసిన సహాయాన్ని అందించారేసిందిగా APNRTSను ఆదేశించారు. మొదట APNRTS పోలాండ్‌లోని తెలుగు అసోసియేషన్‌కు చెందిన శ్రీ చంద్ర భానుతో ఈ కేసు విషయమై చర్చించి వెంకటరమణ గారి పరిస్థితిపై సమాచారాన్ని పొంది అతని కుటుంబ సభ్యులకు తెలియ పరచింది. ఆసుపత్రి యాజమాన్యం మరియు సంబంధిత Employerతో చంద్ర భాను గారు నిరంతరం సమన్వయం చేసి APNRTSకు సమాచారం అందించారు. వెంకటరమణ సతీమణిని భారతదేశం నుండి పోలాండ్‌కు పంపించేందుకు అవసరమైన సహాయ సహకారాలు APNRTS అందించింది. దురదృష్టవశాత్తు ఆమె పోలాండ్‌కు చేరుకున్న అనంతరం వెంకటరమణ మరణించారు. అనంతరం, వెంకటరమణ మృతదేహాన్ని అవసరమైన అధికారిక ప్రక్రియలు పూర్తి చేసి భారతదేశానికి తరలించేందుకు APNRTS, చంద్ర భాను సంయుక్తంగా ఆసుపత్రి యాజమాన్యం, Employer మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన సహాయం అందించడం జరిగింది. మృతదేహం భారతదేశానికి చేరుకున్న అనంతరం విమానాశ్రయం నుండి ఆయన స్వస్థలానికి సురక్షితంగా తరలించేందుకు APNRTS తరఫున ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. తమకు అన్ని విధాలుగా సహకరించిన APNRTSకు వెంకటరమణ సతీమణి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ పిఠాని వెంకట రమణ మరియు శ్రీమతి పిఠాని పూజితలకు సహాయం...

విశాఖపట్నానికి చెందిన కన్సల్టెన్సీ ద్వారా విజిట్ వీసాలపై శ్రీ పిఠాని వెంకట రమణ మరియు శ్రీమతి పిఠాని పూజిత మలేషియాకు 2026లో వెళ్లారు. సదరు సంస్థ వారికి మలేషియాలో ఉద్యోగం మరియు అవసరమైన ఎంప్లాయ్‌మెంట్ వీసాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అయితే, మలేషియాకు చేరుకున్న అనంతరం సదరు సంస్థ హామీ ఇచ్చిన విధంగా అవసరమైన ఎంప్లాయ్‌మెంట్ వీసాలను ఏర్పాటు చేయడంలో విఫలమైందని, అదేవిధంగా అక్కడి యజమాని నుండి తమకు హామీ ఇచ్చిన విధంగా/సరైన వేతనాలు కూడా అందడం లేదని వాపోయారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో, వారు ఇద్దరూ భారతదేశానికి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. అయితే, తమ పాస్‌పోర్టులను తిరిగి అప్పగించేందుకు స్పాన్సర్ ₹1,50,000/- మొత్తాన్ని డిమాండ్ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కారణంగా వారు భారతదేశానికి తిరిగి రావడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోలేకపోతున్నారని, సంబంధిత అధికారుల సహాయం అవసరమని తెలియజేశారు. ఈ సమస్యకు సంబంధించిన సమాచారం సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నారై శాఖా మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ స్పందించి

తగిన చర్యలు తీసుకోవలసిందిగా APNRTS అధికారులను ఆదేశించారు. వెంటనే APNRTS సిబ్బంది సంబంధిత వ్యక్తుల వివరాలను సేకరించి, కేసు వివరాలను మలేషియాలోని భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్ అధికారులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, అవసరమైన సహాయం కోసం సమన్వయం చేశారు. అదేవిధంగా, మలేషియాలోని APNRTS కోఆర్డినేటర్లను సంప్రదించి, బాధితులతో నేరుగా మాట్లాడేలా చర్యలు తీసుకున్నారు. కోఆర్డినేటర్లు బాధితులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకుని, వారిని సంబంధిత భారత కాన్సులేట్‌కు తీసుకువెళ్లి అధికారులతో సమన్వయం చేశారు. ఈ విధంగా APNRTS, భారత రాయబార కార్యాలయం/కాన్సులేట్ మరియు స్థానిక APNRTS కోఆర్డినేటర్ల సమన్వయంతో పిఠాని వెంకట రమణ గారు మరియు పిఠాని పూజిత గారు సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నారు. అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇటువంటి విషయాలలో అప్రమత్తంగా ఉండాలని, విజిట్ వీసాలపై విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేయాలనుకోవడం చట్టరీత్యా చెల్లుబాటు కాదని APNRT విజ్ఞప్తి చేస్తోంది.

ప్రవాసాంధ్రుడి భూమి ఆక్రమణ, ఆస్తిలో జోక్యం, బెదిరింపులు

» FIR నమోదు చేసిన CID NRI సెల్

విదేశాల్లో నివసిస్తున్న NRI శ్రీ హరినాథ్ రెడ్డి గిద్దంరెడ్డిగారు, అన్నమయ్య జిల్లాలోని తమ కుటుంబ ఆస్తికి సంబంధించిన సమస్యపై NRI Cell, CID, ఆంధ్రప్రదేశ్‌ను ఆశ్రయించారు. కొంతమంది వ్యక్తులు తమ కుటుంబ ఆస్తిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆస్తికి ఏర్పాటు చేసిన కంచెను ధ్వంసం చేసి, తమ స్వాధీనంలో ఉన్న ఆస్తి విషయంలో జోక్యం చేసుకుంటున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, తన తల్లిదండ్రులను బెదిరిస్తూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారని, దీంతో కుటుంబ సభ్యుల భద్రతపై ఆందోళనగా ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు పోలీసు శాఖను సంప్రదించినప్పటికీ పరిష్కారం లభించకపోవడంతో, NRI Cell సహాయం కోరారు.

ఫిర్యాదు అందిన వెంటనే NRI Cell, CID, ఆంధ్రప్రదేశ్ సమస్యను పరిశీలించి, అన్నమయ్య జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లింది. ఆస్తి వివాదం, కుటుంబ సభ్యులకు ఎదురవుతున్నట్లు పేర్కొన్న బెదిరింపులు మరియు వారి భద్రతకు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో నిరంతరం ఫాలోఅప్ నిర్వహించింది. అనంతరం, ఫిర్యాదుకు సంబంధించి ములకలచెరువు పోలీస్ స్టేషన్‌లో Cr. No. 78/2026గా కేసు నమోదు చేయబడింది. NRI Cell నిరంతర సమన్వయం మరియు ఫాలోఅప్ ద్వారా NRI కుటుంబానికి సంబంధించిన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరమైన చర్యలు కొనసాగేందుకు సహకరించింది.


NRT
ప్రవాసాంధ్రులకు
ప్రముఖ దేవాలయాల్లో
ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
ఆంధ్రప్రదేశ్‌లోని ఈ 8 ప్రసిద్ధ దేవాలయాల దర్శన సేవలను
APNRTS ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు
తిరుపతి
అన్నవరం
విజయవాడ కనకదుర్గ
ద్వారకా తిరుమల
శ్రీశైలం
కాణిపాకం వినాయక
శ్రీకాళహస్తి
సింహాచలం
ఇప్పుడే APNRTSలో
రిజిస్టర్ చేసుకోండి, మరిన్ని
వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో

విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (FRRO)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (FRRO) ఏర్పాటుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఒక ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా విదేశీయుల నమోదు, వీసా సంబంధిత సేవలను నిర్వహించడానికి మార్గం సుగమమైంది. సెప్టెంబర్ 1, 2025 నాటి నోటిఫికేషన్‌ను సవరిస్తూ ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను మంత్రిత్వ శాఖ జారీ చేసింది.

MINISTRY OF HOME AFFAIRS

NOTIFICATION

New Delhi, the 22nd September, 2026

S.O. 5213(E).— In pursuance of clause (c) of section 2 of the Immigration and Foreigners Act, 2025 (13 of 2025), the Central Government, hereby makes the following amendments in the notification of the Government of India in the Ministry of Home Affairs, published in the Gazette of India, Extraordinary, Part II, Section 3 Sub-section (ii), vide number SO.3990 (E), dated the 1st September, 2025, namely:-

In the said notification, in the Table,—

(i) against serial numbers 8, in column (3), the entry "Andhra Pradesh" shall be omitted.

(ii) after serial number 16 and the entries relating thereto, the following serial number and entries shall be inserted, namely:—

"	17.	Foreigners Regional Registration Officer, Amaravati	Andhra Pradesh "

[F. No. 25022/14/2022-Imm]

Dr. SANDEEP N MAHATME, Jt. Secy.

Note: The principal notification was published in the Gazette of India, Extraordinary, Part II, Section 3, Sub-section (ii), dated the 1st September, 2025 *vide* number S.O. 3990 (E), dated the 1st September, 2025 and amendment issued vide notifications S.O. 5403 dated 26.11.2025 and S.O.3217 dated 18.06.2026.

హైదరాబాద్‌లోని FRRO పరిధి నుండి ఆంధ్రప్రదేశ్‌ను తొలగించి, అమరావతిలో FRROను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తూ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సందీప్ ఎన్ మహాత్మే ఉత్తర్వులు జారీ చేశారు. FRRO తమకు కేటాయించిన పరిధిలో విదేశీయుల నమోదు, వీసా పొడిగింపు, ఇతర వలస సంబంధిత విషయాలతో సహా విదేశీ పౌరుల కోసం అనేక రకాల సేవలను నిర్వహిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న లేదా పనిచేస్తున్న విదేశీ పౌరులు గతంలో FRRO హైదరాబాద్ పరిధిలో సేవలు పొందేవారు. అయితే అమరావతిలో కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా వారు ఇకపై హైదరాబాద్ వెళ్ళవలసిన పనిలేదు. అమరావతి రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ కార్యాలయం ఇక్కడ ఏర్పాటు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనుబంధాన్ని బలపరుస్తుంది. రాష్ట్ర రాజధానిగా అమరావతి యొక్క సంస్థాగత మరియు భౌతిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్న తరుణంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. విదేశీ పెట్టుబడిదారులు, వ్యాపార ప్రతినిధులు, నిపుణులు, విద్యార్థులు మరియు పరిశోధనా సిబ్బందికి ఇది మరింత ఉపయోగకరం. రాజధాని ప్రాంతంలో మరియు దాని చుట్టుపక్కల అంతర్జాతీయ వ్యాపారం, విద్య, పరిశోధన మరియు పెట్టుబడి కార్యకలాపాలు విస్తరిస్తున్నందున, ఈ FRRO ఏర్పాటు మరింత ప్రాముఖ్యతను సంతరించుకోవచ్చు. అమరావతిలో FRRO ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్ వలస-సేవల వ్యవస్థలో పరిపాలనా పరంగా మంచి మార్పుగా భావించవచ్చు. రాష్ట్రంలో పనిచేస్తున్న విదేశీ పౌరులు మరియు సంస్థలకు ఒక కీలకమైన కేంద్ర ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన **రావి రాధాకృష్ణ** పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అభినందిస్తున్న రాష్ట్ర ఎన్నారై శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్నార్టీఎస్ ప్రెసిడెంట్ **డాక్టర్ వేమూరు రవి కుమార్** తదితరులు.

రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎన్నారై నిధులతో చేపట్టిన APNRT ఐకాన్ టవర్ నిర్మాణ పనుల ప్రగతి

చీరాల బీచ్ రిసార్ట్‌కు కొత్త కళ

» అడ్వెంచర్ టూరిజం నుంచి అంతర్జాతీయ హాస్పిటాలిటీ వరకు.

» తీరప్రాంత పర్యాటకంలో వేగంగా మారుతున్న చీరాల

చీరాల: ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంత పర్యాటకానికి చీరాల కొత్త రూపాన్ని సంతరించుకుంటోంది. ప్రకృతి అందాలతో ఇప్పటికే పర్యాటకులను ఆకర్షిస్తున్న చీరాల బీచ్, పరిసర ప్రాంతాలు ఇప్పుడు అడ్వెంచర్ టూరిజం, ఆధునిక రిసార్టులు, అంతర్జాతీయ స్థాయి హాస్పిటాలిటీ పెట్టుబడులు వంటి కొత్త అవకాశాలతో మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి. బాపట్ల జిల్లా అధికారిక పర్యాటక సమాచారం ప్రకారం, చీరాల పరిసరాల్లోని ఓడరేవు, రామాపురం వంటి బీచ్‌లు ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. చీరాలకు సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓడరేవు బీచ్ వాటర్ స్పోర్ట్స్, ఫిషింగ్, బోట్ రైడ్స్ వంటి కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందుతోంది. రామాపురం బీచ్ ప్రశాంతమైన తీరప్రాంతంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది.

'డైవ్ చీరాల'తో అడ్వెంచర్ టూరిజానికి కొత్త ఊపు

చీరాల తీరప్రాంత పర్యాటకంలో ఈ సంవత్సరం కీలక పరిణామం చోటుచేసుకుంది. పాండురంగ బీచ్‌లో 'డైవ్ చీరాల' కార్యక్రమం కింద జెట్ స్కీ తదితర అడ్వెంచర్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. చీరాల–సూర్యలంక తీరప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పాండురంగ బీచ్‌లో

అడ్వెంచర్ కార్యకలాపాలను ప్రారంభించడంతో పాటు, పర్యాటకుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పోలీసు, మత్స్యశాఖ, అటవీశాఖ, మెరైన్ పోలీస్ తదితర విభాగాల సమన్వయంతో జిల్లా స్థాయి అడ్వెంచర్ కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో చీరాల బీచ్ పర్యాటకం కేవలం సముద్రతీర విహారానికే పరిమితం కాకుండా అడ్వెంచర్ అనుభవాలు, కుటుంబ వినోదం, వీకెండ్ టూరిజం వైపు విస్తరిస్తోంది.

చీరాల తీరానికి అంతర్జాతీయ హాస్పిటాలిటీ ప్రాజెక్టు

చీరాల పర్యాటక రంగంలో మరో ముఖ్యమైన పరిణామంగా అంతర్జాతీయ హోటల్ సంస్థ Accor, 'No-votel Chirala Beach' పేరుతో 225 గదుల బీచ్‌ఫ్రంట్ రిసార్ట్ ప్రాజెక్టును ప్రకటించింది. ఈ ప్రాజెక్టు 2031లో ప్రారంభం కావాల్సి ఉండగా, కుటుంబ పర్యాటకం, డెస్టినేషన్ వేడుకలు, సమావేశాలు, కార్పొరేట్ రిట్రీట్స్ వంటి విభాగాలను లక్ష్యంగా

చేసుకోనుంది. 3.15 ఎకరాల సముద్రతీర ప్రాంతంలో నిర్మించనున్న ఈ హోటల్‌లో 225 నుంచి 250 వరకు అతిథి గదులు, సూట్‌లు, అత్యాధునిక రెస్టారెంట్లు, విందు, సమావేశ మందిరాలు, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిట్‌నెస్ సెంటర్‌తో పాటు పలు వినోద సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా చీరాల ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు పర్యాటక రంగానికి కొత్త ఊపు రానుంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం చేయనుంది. ఈ ప్రాజెక్టులో రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిట్‌నెస్ సెంటర్‌తో పాటు సుమారు 1,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బ్యాంక్వెట్, మీటింగ్ సదుపాయాలు ఉండనున్నాయి. ఇలాంటి అంతర్జాతీయ స్థాయి హాస్పిటాలిటీ ప్రాజెక్టులు చీరాల తీరప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు పర్యాటకం, ఉపాధి, స్థానిక వ్యాపారాలకు కొత్త అవకాశాలను కల్పించే అవకాశం ఉంది.

రిసార్టులు.. కుటుంబ పర్యాటకానికి ఆకర్షణ

చీరాల–రామాపురం–వొడరేవు తీరప్రాంతాల్లో ఇప్పటికే పలు రిసార్టులు, బస సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. సముద్రతీరానికి సమీపంలో కుటుంబంతో ప్రశాంతంగా గడపడం, ఉదయం సూర్యోదయాన్ని వీక్షించడం, సాయంత్రం సముద్రతీరంలో విహరించడం వంటి అనుభవాలు పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.

Riviera Beach Resort, Seabreeze Beach Resorts, KADALI BEACH RESORTS వంటి రిసార్టులు చీరాల తీరప్రాంతంలో పర్యాటక వసతులు విస్తరిస్తున్న తీరును ప్రతిబింబిస్తున్నాయి.

కుటుంబ విహారాలు, వారాంతపు పర్యటనలు, స్నేహితుల బృందాల సందర్శనలు, చిన్న కుటుంబ కార్యక్రమాలకు తీరప్రాంత రిసార్టులు అనుకూల వేదికలుగా మారుతున్నాయి.

పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యం

తీరప్రాంత పర్యాటక అభివృద్ధితో పాటు పర్యాటకుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తుంది ప్రభుత్వం. గతంలో చీరాల తీరంలోని కొన్ని ప్రాంతాల్లో సముద్రపు కోత, తీరానికి సమీపంలో గుంతలు ఏర్పడిన నేపథ్యంలో సంబంధిత అధికారులు కొన్ని ప్రాంతాల్లో పర్యాటకుల ప్రవేశంపై ఆంక్షలు విధించారు. అందువల్ల పర్యాటకులు అధికారికంగా అనుమతించిన ప్రాంతాల్లోనే సముద్రంలోకి వెళ్లడం, హెచ్చరిక బోర్డులను పాటించడం, సముద్ర పరిస్థితులపై అధికారుల సూచనలను అనుసరించడం అవసరం. అలాగే వాటర్ స్పోర్ట్స్‌లో పాల్గొనే సమయంలో నిర్వాహకులు సూచించే భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

ప్రవాసాంధ్రులకు కొత్త పర్యాటక గమ్యం

విదేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు స్వదేశానికి వచ్చినప్పుడు కుటుంబంతో కలిసి సందర్శించేందుకు చీరాల ఒక ఆసక్తికరమైన తీరప్రాంత గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతోంది. ఆధునిక రిసార్టులు, అడ్వెంచర్ కార్యకలాపాలు, సముద్రతీర ప్రకృతి అందాలు, సమీపంలోని ఇతర పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ చీరాలను కుటుంబ పర్యాటక గమ్యస్థానంగా మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ప్రవాసాంధ్రులు చీరాల వంటి ప్రాంతాలను సందర్శించడం ద్వారా స్థానిక హోటళ్లు, రిసార్టులు, రెస్టారెంట్లు, రవాణా, చిన్న వ్యాపారాలు, స్థానిక ఉత్పత్తులకు కూడా ఆర్థిక ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. అడ్వెంచర్ టూరిజం కార్యకలాపాలు, కొత్త హాస్పిటాలిటీ ప్రాజెక్టులు, రిసార్ట్ వసతుల విస్తరణతో చీరాల తీరప్రాంతం రాబోయే రోజుల్లో మరింత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానంగా రూపుదిద్దుకునే అవకాశం ఉంది. చీరాల–వొడరేవు–రామాపురం తీరప్రాంతాలను సమగ్ర పర్యాటక సర్క్యూట్‌గా పరిచయం చేయడం, స్థానిక ప్రకృతి, సంస్కృతి, ఆహారం, సముద్రతీర అనుభవాలను ఒకే పర్యాటక అనుభవంగా అందించడం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత ప్రాచుర్యం కల్పించవచ్చు.

శుభ కార్యాలకు

|| శ్రీవారి పవిత్ర నూలు ||

APNRTS శ్రీ వారి హుండీ నుంచి వచ్చిన పవిత్ర నూలును భక్తులకు అందిస్తోంది.
ఈ పవిత్ర నూలును కానుగోలు చేసి మీ శుభ సందర్భాల్లో ఉపయోగించండి.

శిశు జననం | విద్య | వివాహాలు | నూతన వ్యాపారం | గృహప్రవేశం

కేట్లు

రూ. 1000

రూ. 2000

పవిత్ర నూలును తిరుమల లేదా APNRTS ఆఫీస్ (తాడేపల్లి)లో పొందవచ్చు

24/7 హెల్ప్ లైన్

ఇప్పుడే APNRTSలో నమోదు చేసుకోండి. మరిన్ని వివరాలకు సంప్రదించండి

+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in

మన గణపతి... మన సంప్రదాయం

» ఇంతితై వటుడింతై అన్నట్లు బర్మింగ్హాం లో తెలుగు వారి సందడి

విదేశానికి వచ్చినప్పుడు మనతో పాటు వచ్చేది కేవలం మన సామాను కాదు. మన భాష, మన జ్ఞాపకాలు, మన ఆచారాలు, మన పండుగలు. ఇవన్నీ కూడా మనతో పాటే వస్తాయి. కొన్ని సూట్ కేసు లో సర్దుకుని వస్తాయి. మరికొన్ని మనసులో సర్దుకుని వస్తాయి.

నేను 2002లో యూకేకి వచ్చాను. ఇక్కడికి వచ్చిన తర్వాత వచ్చిన మొదటి వినాయక చవితి ఇప్పటికీ నాకు గుర్తుంది.

ఆ రోజు ఇక్కడ ఒక సాధారణమైన పనిదినం. బయట మేళతాళాలు లేవు. వీధుల్లో పందిళ్లు లేవు. గుమ్మం ముందు మామిడాకులు లేవు. ఉదయాన్నే పూలు, పత్రి కోసం పరుగులు లేవు. మన ఊర్లో ఆ రోజు ఉదయం ఐదు గంటలకే మొదలయ్యే సందడి...

ఇక్కడ ఒక పెద్ద నిశ్శబ్దం.

కానీ ఇది నా కథ కాదు. నా లాంటి ఎంతోమంది కథ. ఒకే ఊహను, ఒకే వెలితిని, ఒకే ఆశను మనసులో మోసుకుని ఈ దేశానికి వచ్చిన ఎన్నో కుటుంబాల కథ.

అప్పట్లో బర్మింగ్‌హామ్‌లో తెలుగు కుటుంబాలు వేళ్లమీద లెక్కపెట్టేంత మందే ఉండేవారు.

పండుగ వచ్చిందంటే ఎవరో ఒకరి ఇంట్లో నలుగురైదుగురం కలుసుకోవడం, ఒక చిన్న పూజ చేసుకోవడం, ప్రసాదం పంచుకోవడం, రాత్రి వరకు ఊరి జ్ఞాపకాలు చెప్పుకోవడం – అంతే.

ఆ కలయికల్లో ఒక గొప్ప సంతోషం ఉండేది. కానీ ఇళ్లకు తిరిగి వెళ్తున్నప్పుడు లోపల ఎక్కడో ఒక చిన్న వెలితి కూడా ఉండేది. "మన ఊర్లో గణపతి పండుగ రోజు ఉండే ఆ సందడి, ఆ కోలాహలం, ఆ వాతావరణం... ఇక్కడ పుట్టిన మన పిల్లలకు ఎప్పుడైనా తెలుస్తుందా?" ఆ ప్రశ్న ఒక్క నాదే కాదు. అక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరిదీ.

ఒక ఆలోచన... ఒక ఉత్సవం

2013లో అదే ఆలోచనతో ఉన్న కొద్దిమంది స్నేహితులు, కుటుంబాలు కలిసి ఉత్సవ సమితి ఏర్పాటైంది. ఆ ఆలోచనలో, ఆ ప్రయాణంలో నేనూ ఒక భాగం. ఉద్దేశం ఒక్కటే – తరువాతి తరానికి మన సంప్రదాయాలను అందించడం. మొదట ఇది చాలా చిన్న కార్యక్రమం. కొన్ని కుటుంబాలు, ఒక చిన్న హాలు, ఇళ్ల నుంచి తెచ్చిన వంటకాలు, అందరూ కలిసి చేసుకున్న పూజ. ఖర్చులు మనవే. ఏర్పాట్లు మనవే. కుర్చీలు వేసేది మనమే, తీసేది మనమే. కానీ ఇప్పుడు

ప్రతి సంవత్సరం మూడు వేల నుంచి మూడు వేల ఐదు వందల మంది భక్తులు, కుటుంబాలు, పిల్లలు ఒకచోట చేరుతున్నారు. ఇప్పుడు బర్మింగ్‌హామ్ ఒక్కటే కాదు – యూకేలోని ఎన్నో నగరాల నుంచి కుటుంబాలు ఈ ఉత్సవానికి వస్తున్నాయి. ఈ సంవత్సరం సెప్టెంబరు 19న జరిగిన ఉత్సవం కూడా అదే భక్తిశ్రద్ధలతో, అదే సందడితో, వేలాది మంది సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ ఎదుగుదల వెనుక ఎంతోమంది స్వచ్ఛంద సేవకుల నిస్వార్థమైన కృషి ఉంది. ఎవరి పేరు కోసం కాదు. ఏ గుర్తింపు కోసం కాదు. మన పండుగ ఇక్కడ బతికి ఉండాలి అనే ఒకే ఒక ఆశ కోసం.

ప్రతి సంవత్సరం గణపతి విమానంలో వస్తాడు

మా ఉత్సవంలో ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం గణపతి విగ్రహం ఇండియా నుంచే వస్తుంది. విమానంలో, ఎంతో జాగ్రత్తగా, ఎన్నో ఏర్పాట్ల మధ్య. ఆ విగ్రహ రూపం ప్రతి సంవత్సరం మారుతుంది. ఇక్కడి మన పండితుల సూచనల మేరకు, ఆ ఏడాదికి ఏ రూపం అనుకూలమో నిర్ణయించి, అలాగే తయారు చేయిస్తాం. అందుకే ప్రతి సంవత్సరం గణపతి కొత్త రూపంలో మన మధ్యకు వస్తాడు. విమానాశ్రయం నుంచి గణపతిని తీసుకువచ్చే ఆ ప్రయాణం – మాకు ఉత్సవానికి ముందే జరిగే మొదటి ఉత్సవం. ఏడాది తర్వాత ఇంటికి తిరిగి వస్తున్న ఒక ఆత్మీయుడి కోసం గుమ్మం ముందు ఎదురుచూసినట్టు ఉంటుంది ఆ నిరీక్షణ. ఏ దశలోనూ ఏ పొరపాటూ జరగకుండా ఇక్కడ ఉన్న మన పండితులు ఎంతో శ్రద్ధగా, విగ్రహ రూపం నుంచి ముహూర్తాలు, పూజా విధానం, ప్రతిష్ఠ, నిమజ్జనం వరకు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

ప్రతి విషయంలో వాళ్ల సూచనలే మాకు దిక్సూచి. ఉత్సవం రోజు గణపతిని పల్లకిలో తీసుకువచ్చి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తాం. పల్లకి మోయడం – అది ఎవరికి దక్కుతుందా అని అందరూ ఎదురుచూసే క్షణం. "మేమంటే మేము మోస్తాం" అని ముందుకు వచ్చే చేతులను లెక్కపెట్టడం కష్టం. పెద్దలు, యువకులు, కొందరు పిల్లలు కూడా.

ఆ భారం ఎవరికీ భారంగా అనిపించదు. అది ఒక అదృష్టం. ఆ క్షణం ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. ఎందుకంటే – మన ఊరి గణపతి పండుగ వాతావరణాన్ని, వేల మైళ్ల దూరంలో ఉన్న ఈ నగరంలో మనమే, మన చేతులతో సృష్టించుకున్నామన్న భావన కలుగుతుంది. ఒకప్పుడు ఏమీ లేదని బాధపడిన చోట, ఈరోజు అదే వాతావరణం మనమే నిలబెట్టుకున్నాం.

మహా ప్రసాదం – అరటి ఆకులో బంతి భోజనం

పూజ అనంతరం అందరికీ మహా ప్రసాదం. ఇందులో ఒక చిన్న కథ ఉంది. మొదటి రోజుల్లో మేము ఇస్తరాకులు ఇండియా నుంచి తెప్పించుకునేవాళ్లం. ఇప్పుడు అరటి ఆకుల్లో మహా ప్రసాదం వడ్డిస్తున్నాం. బంతి భోజనాలు. వరుసలుగా కూర్చున్న కుటుంబాలు. ముందు అరటి ఆకు. రకరకాల వంటలు. వడ్డనలు అన్నీ స్వచ్ఛందంగానే జరుగుతాయి. ఎవరూ ఎవరినీ అడగరు – "నేను చేస్తాను" అని ముందుకు వచ్చేవారే ఎక్కువ. పిల్లలకు అది ఒక సరదా. చిన్న చిన్న గిన్నెలు పట్టుకుని నెయ్యి, ఉప్పు, పొడులు, చిన్న చిన్న కూరలు వడ్డిస్తూ వరుసల మధ్య తిరుగుతారు. ఆ ఒక్క పని ఆ రోజంతా వాళ్లకు ఒక గర్వం. మనలో ఎంతోమందికి ఇది మన ఊర్లో పెళ్లిళ్లలో, పండుగల్లో చూసిన దృశ్యం. వేల మైళ్ల దూరంలో అదే దృశ్యాన్ని మళ్లీ చూసినప్పుడు కళ్లు కొంచెం చెమ్మగిల్లుతాయి. భజనలు, పాటలు, నృత్యాలు. తెలుగు మాటలు, తెలుగు పాటలు, తెలుగు నవ్వులు. ఆ ప్రాంగణం కొన్ని గంటలపాటు ఒక చిన్న భారతదేశంలా మారిపోతుంది.

గణపతి లడ్డూ వేలం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణ. చూసేవారికి అది ఒక వేలంలా కనిపించవచ్చు.

కానీ పాల్గొనేవారికి దాని వెనుక ఉన్న భావన వేరు. గణపతి లడ్డూ దక్కితే ఆ ఏడాదంతా ఆయన ఆశీర్వాదం మనతోనే ఉంటుందనే నమ్మకం. హాలంతా చప్పట్లు, నవ్వులు, ఉత్సాహం. వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని పూర్తిగా ఉత్సవ కార్యక్రమాల నిర్వహణకే ఉపయోగిస్తారు.

ఊరేగింపు... నిమజ్జనం

రోజంతా జరిగిన పూజలు, కార్యక్రమాల అనంతరం గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్తాం.

భక్తుల సందడి, డోలు వాయిద్యాలు, పాటలు, నృత్యాలు, "జై గణేష్" నినాదాలు.

ఒకవైపు మనం యూకేలో ఉన్నామన్నది నిజం. కానీ ఆ క్షణంలో మనసుకు అనిపించేది ఒక్కటే

"ఇది బర్మింగ్‌హామ్ కాదు... మన ఊర్లో నిమజ్జనం జరుగుతున్నట్టుంది." నిమజ్జన సమయంలో స్థానిక పోలీసు అధికారులు కూడా మాకు సహకరిస్తారు. ట్రాఫిక్, భద్రత అన్నీ వాళ్లే చూసుకుంటారు. కార్యక్రమం క్షేమంగా ముగిసే వరకు మాతోనే ఉంటారు. ముగిశాక మా పక్కనే నిలబడి మా ప్రసాదాన్ని వాళ్లూ స్వీకరిస్తారు. ఆ దృశ్యం చూసినప్పుడు ఒక విషయం అర్థమవుతుంది – మన పండుగ ఇప్పుడు ఈ నగరానికీ తెలుసు. ఈ ఊరు మనల్ని తనలో కలుపుకుంది. గణపతిని నీటిలో వదిలే ఆ క్షణంలో ఎప్పుడూ ఒక చిన్న దిగులు. అది పండుగ ముగిసిన బాధ కాదు. కొన్ని రోజులు మనతో ఉన్న ఒక ఆత్మీయుడు వీడ్కోలు తీసుకుంటున్న భావన. వచ్చే సంవత్సరం మళ్లీ రావాలని కోరుకుంటూ అందరూ కలిసి నినదిస్తాం – "గణపతి బప్పా మోరియా!"

మన పిల్లలకు ఈ సంప్రదాయం ఎలా చేరుతుంది?

ఈ ప్రయాణంలో మా అందరికి ఎప్పుడూ ఒక ఆలోచన ఉండేది. వాళ్లు ఇక్కడే పుట్టారు. ఇక్కడి పాఠశాలల్లో చదువుతున్నారు. మనం చిన్నప్పుడు చెరువు గట్టు మట్టితో గణపతిని చేసుకున్న అనుభవం వాళ్లకు ఉండకపోవచ్చు. మనకు అది ఆట. వాళ్లకు అది ఒక కథ మాత్రమే.

అందుకే పిల్లలను సంప్రదాయానికి కేవలం ప్రేక్షకులుగా కాకుండా భాగస్వాములుగా చేయాలనే ఉద్దేశంతో "మేక్ యువర్ ఓన్ గణేశా" కార్యక్రమం మొదలైంది. ఈ ఆలోచన ఎవరో ఒకరిది కాదు –తల్లిదండ్రులు, స్వచ్ఛంద సేవకులు, యువత అందరూ కలిసి రూపుదిద్దిన ఆలోచన.

ఇప్పుడు ఈ వర్క్‌షాప్‌లలో దాదాపు రెండు వేల చిన్న మట్టి మూర్తులు తయారవుతున్నాయి.

అందులో ఇంకొక అందమైన విషయం ఉంది – ఇది పిల్లల కార్యక్రమంగా మొదలైంది, కానీ ఇప్పుడు అరవై దాటిన పెద్దవాళ్లు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పిల్లలే తమ చేతులతో పర్యావరణహితమైన మట్టి గణపతిని తయారు చేసుకుంటారు. ఇంటికి తీసుకెళ్తారు. తామే పూజ చేసుకుంటారు. ఒక చిన్నారి తను చేసిన గణపతిని రెండు చేతులతో జాగ్రత్తగా పట్టుకుని, కళ్లు మెరుస్తూ " ఇది నేనే చేశాను" అని చెప్పే క్షణం – గణపతిపై మనకున్న భక్తి, ఆయన సృష్టించిన ఈ భూమిని కాపాడటం వరకూ విస్తరించాలి – ఇదే ఈ కార్యక్రమం వెనుక ఉన్న ఆలోచన.

ఈ వర్క్‌షాప్‌లు ఇప్పుడు బర్మింగ్‌హామ్‌తో పాటు కోవెంట్రీ, సోలిహల్, సటన్ కోల్డ్‌ఫీల్డ్, రగ్బీ ప్రాంతాల్లోనూ నిర్వహించబడుతున్నాయి. ఈ సెప్టెంబరులో కూడా ఉత్సవానికి ముందు ఇవి ఘనంగా జరిగాయి.

ఇది అందరి కృషి

ఈ ఉత్సవం వెనుక ఏ ఒక్కరి కృషి లేదు. వందల చేతుల కృషి ఉంది. ఏడాది పొడవునా ప్లానింగ్ చేసేవారు. హాలు, అనుమతులు, ఏర్పాట్లు చూసేవారు. వంటలు చేసేవారు. వడ్డించేవారు. పిల్లలకు నృత్యాలు నేర్పించేవారు. పూజా సామగ్రి సమకూర్చేవారు. ఊరేగింపు ఏర్పాట్లు చూసేవారు. రాత్రి చివరి వరకు ఉండి హాలును శుభ్రం చేసి వెళ్లేవారు. వాళ్లలో చాలామంది వేదిక మీద ఎప్పుడూ కనిపించరు. ఫొటోల్లో ఉండరు. కానీ ఈ ఉత్సవం నిలబడి ఉన్నది వాళ్ల మీదే.

ఇక్కడ ఒక్కొక్కరి పేరు రాయడం మొదలుపెడితే ఈ వ్యాసం సరిపోదు.

సంప్రదాయం అంటే...

సంప్రదాయం అంటే గతాన్ని అలాగే మోసుకెళ్లడం మాత్రమే కాదు. తరువాతి తరానికి అర్థమయ్యేలా దాన్ని అందించడం. మన పిల్లలు మనలా పెరగకపోవచ్చు. మన చిన్ననాటి అనుభవాలు వాళ్లకు ఉండకపోవచ్చు. కానీ మన పండుగల వెనుక ఉన్న భావాన్ని వాళ్లకు పరిచయం చేయవచ్చు. గణపతి అంటే కేవలం ఒక విగ్రహం కాదు. అది మన కుటుంబాలను కలిపే ఒక సందర్భం. మన సమాజాన్ని ఒకచోట చేర్చే ఒక వేదిక. 2002లో నేను ఇక్కడికి వచ్చినప్పుడు, పండుగ చేసుకోవడానికి కలిసింది కొద్దిమందే. 2013 నుంచి ఆ కథ పూర్తిగా మారి పోయింది.ఈ మార్పు కేవలం సంఖ్యల్లో వచ్చిన మార్పు కాదు. ఇది ఒక కమ్యూనిటీ ఎదిగిన కథ.

అందుకే ఇది మాకు ఒక కార్యక్రమం కాదు. ఇది మాకు ఒక పెద్ద పండుగ.

విదేశాల్లో నివసిస్తూ మన సంస్కృతిని కాపాడుకోవడం ఒక్కరి బాధ్యత కాదు – అది మనందరి బాధ్యత.

గణపతి బప్పా మోరియా!

- చక్రి మొవ్వ
రీజినల్ కోఆర్డినేటర్, నార్తర్న్ యూరప్,
యూకే ఏపీఎన్ఆర్‌టీఎస్ (APNRTS)

NRT
AP Non Resident Telugu Society

AP NRIs

మీ స్థానిక సమాచారాన్ని, అనుభవాలను ప్రపంచ తెలుగు వారితో పంచుకోండి

- తెలుగు సంఘాల కార్యక్రమాలు
- ఉద్యోగ అవకాశాలు
- మీరు నివసిస్తున్న దేశంలోని విశిష్టతలు
- సామాజిక & సాంస్కృతిక విశేషాలు
- పర్యాటక ఆకర్షణలు

మీ వివరాలను APNRTSకి MAIL ద్వారా పంపండి

మీ సమాచారాన్ని ప్రపంచ తెలుగు వారికి చేరవేసేలా
APNRTS E-MAGAZINEలో మీ పేరు,
ఫోటోతో ప్రచురించబడతాయి.

+91 08632340678 | +91 8500027678 | apnrtsnews@gmail.com | www.apnrts.ap.gov.in

NRT

భక్తుల చెంతకే అమ్మవారి ఆశీస్సులు

NRIల కోసం ప్రత్యేక పూజా సేవలు

విజయవాడ **శ్రీ కనకదుర్గ** అమ్మవారి దివ్య పూజలను మీరు నివసిస్తున్న దేశంలోనే, మీ ఇంటిలో గానీ లేదా మీ కమ్యూనిటీలో గానీ నిర్వహించుకునే సదవకాశం.

APNRTS సమన్వయంతో పండితులు మీ వద్దకే వచ్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు

మరిన్ని వివరాల కోసం **APNRTS**ను సంప్రదించండి.



విద్యార్థుల కొరకు ప్రయోజనాలు:
(ప్రీమియం Rs.218/- ఒక సంవత్సరానికి)
(వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

ప్రమాదం వలన సంభవించే గాయాల వల్ల అస్వస్థతకు గురైతే

- ప్రమాదం వలన సంభవించే గాయాలకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు
- **ప్రమాదంకు గురై చదువు కొనసాగించడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు**

కావాల్సిన పత్రాలు/ డాక్యుమెంట్స్ (ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు):

- పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ
- పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ
- ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్)

24/7
మరిన్ని వివరాలకు
APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్
+91 863 2340678
వాట్సాప్ నెంబర్
+91 8500027678
insurance@apnrts.com ను సంప్రదించగలరు

NRT

"ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APNRT సొసైటీ ద్వారా **"ప్రవాసాంధ్ర భరోసా బీమా"** పథకాన్ని అందిస్తోంది.



apnrts.ap.gov.in /APNRTS /APNRTSOfficial

ఈ బీమా పొందాలంటే

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన, ఉద్యోగులు, వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం రూ. 590/-లు మరియు విద్యార్థులు ఒక (01) సంవత్సరానికి కేవలం రూ.218/-లు చెల్లించి ఈ బీమా పొందవచ్చు

ఉద్యోగులు, వలస కార్మికుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.590/- 3 సంవత్సరాలకు) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
- **ప్రమాదం వలన మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ. 50 వేల వరకు చెల్లింపు**

కంపెనీ యాజమాన్యంతో న్యాయపరమైన సమస్యలకు

ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏదైనా సమస్యలు తలెత్తినట్లైతే, ఆ సమస్యల పరిష్కారానికి అయ్యే **న్యాయ పరిష్కార ఖర్చుల క్రింద రూ.45 వేల వరకు చెల్లింపు**

ప్రమాదం వలన సంభవించే గాయాలు / అస్వస్థతకు గురైతే

- **ప్రమాదం వలన సంభవించే గాయాలు/ అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు**
- ప్రమాదం/అస్వస్థతకు గురై ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

మహిళా ఉద్యోగులకు

బీమా చేయబడిన మహిళా ప్రవాసాంధ్రులు (ఉద్యోగులు) **బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 35 వేల** వరకు లేదా **సిజేరియన్ ఆపరేషన్ ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 50 వేల** వరకు చెల్లింపు

నవవిధ భక్తి మార్గాలు
భగవంతుని చేరే తొమ్మిది మార్గాలు

భక్తి అనేది కేవలం దేవుడిని పూజించడం మాత్రమే కాదు. భగవంతునిపై విశ్వాసం, ప్రేమ, శరణాగతి, సేవాభావం కలిగి జీవించడమే నిజమైన భక్తి. మనిషి తన ఆలోచనలు, మాటలు, చేతల ద్వారా భగవంతునికి చేరువ కావడానికి భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అనేక భక్తి మార్గాలు వివరించబడ్డాయి. వాటిలో ప్రధానంగా పేర్కొనబడినవి నవవిధ భక్తి మార్గాలు. శ్రీమద్భాగవతంలో ప్రహ్లాదుడు భక్తికి సంబంధించిన తొమ్మిది విధానాలను వివరించినట్లు సంప్రదాయం చెబుతుంది. అవి శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం. ఈ తొమ్మిది మార్గాలు ఒక్కొక్కటి భక్తి యొక్క ఒక ప్రత్యేకమైన భావాన్ని ప్రతిబింబిస్తాయి. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునితో ఈ విధంగా అంటాడు. "చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోఽర్జున । ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥ మనిషి దేవుణ్ణి ఆశ్రయించే కారణాలు వేర్వేరుగా ఉండవచ్చు. కష్టంలో ఉన్నవాడు రక్షణ కోసం, తెలుసుకోవాలనుకునేవాడు జ్ఞానం కోసం, కోరుకున్నది పొందాలనుకునేవాడు ప్రయోజనం కోసం, జ్ఞాని భగవంతుని తత్త్వాన్ని గ్రహించి, అనన్య భక్తితో భగవంతుని ఆశ్రయిస్తాడు. నవవిధ భక్తి మార్గాలు తొమ్మిది వేర్వేరు పద్ధతులుగా కనిపించినప్పటికీ వాటి అంతరార్థం ఒక్కటే

1. శ్రవణం - భగవంతుని మహిమలను వినడం

నవవిధ భక్తి మార్గాలలో మొదటిది శ్రవణం. భగవంతుని నామం, రూపం, గుణాలు, లీలలు, మహిమలను భక్తితో వినడం శ్రవణం. పురాణాలు, ఇతిహాసాలు, భగవద్గీత, భక్తుల జీవితచరిత్రలు వినడం ద్వారా మనలో ఆధ్యాత్మిక భావనలు పెరుగుతాయి. మంచి విషయాలను వినడం మన ఆలోచనా విధానాన్ని మార్చి, ధర్మబద్ధమైన జీవనానికి ప్రేరణనిస్తుంది. అందుకే మన పూర్వీకులు దేవాలయాలలో హరికథ కాలక్షేపం, ఆధ్యాత్మిక ప్రసంగాలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారు.

2. కీర్తనం - భగవంతుని నామమహిమలను గానం చేయడం

భగవంతుని నామాన్ని పాడటం, భజనలు చేయడం, స్తోత్రాలు చదవడం లేదా ఆయన మహిమలను ఇతరులతో పంచుకోవడం కీర్తన. "నామస్మరణ"కు భారతీయ భక్తి సంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉంది. భగవంతుని నామాన్ని భక్తితో పలకడం ద్వారా మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. "నామసంకీర్తనం యస్య సర్వపాప ప్రణాశనం" అనే పవిత్రమైన భావం భారతీయ భక్తి సంప్రదాయంలో నామస్మరణకు ఉన్న విశిష్టతను తెలియజేస్తుంది. భగవంతుని దివ్యనామాన్ని భక్తితో, శ్రద్ధతో స్మరించడం, జపించడం, సంకీర్తనం చేయడం ద్వారా మనిషి తనలోని ప్రతికూల భావాలను తొలగించుకుని ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకోవచ్చని భక్తి సంప్రదాయం విశ్వసిస్తుంది.

3. స్మరణం - నిరంతర భగవచ్చింతన

భగవంతుని ఎల్లప్పుడూ మనసులో స్మరించుకోవడం స్మరణ భక్తి. జీవితంలో ఎన్ని పనులు ఉన్నప్పటికీ మనసులో దైవభావాన్ని నిలుపుకోవడం ఈ మార్గం యొక్క ప్రత్యేకత. సుఖంలోనూ, కష్టంలోనూ భగవంతుడిని స్మరించడం ద్వారా మనిషిలో ధైర్యం, సహనం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. యస్య స్మరణమాత్రేణ జన్మసంసారబంధనాత్ విముచ్యతే నమస్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే" అనే శ్లోకం భగవంతుని స్మరణ మహిమను ఎంతో అందంగా వివరిస్తుంది. భగవంతుని నామాన్ని, రూపాన్ని, తత్వాన్ని భక్తితో స్మరించడం ద్వారా మనిషి జన్మజన్మలుగా అనుభవిస్తున్న సంసార బంధనాల నుంచి విముక్తి పొందగలడనే విశ్వాసాన్ని ఈ శ్లోకం వ్యక్తపరుస్తుంది.

4. పాదసేవనం — సేవలోనే భక్తి

భగవంతుని పాదాలను సేవించడం పాదసేవన భక్తిగా పేర్కొనబడుతుంది. ఆలయంలో సేవ చేయడం, పుణ్యక్షేత్రాల్లో భక్తులకు సహాయం చేయడం, భగవంతుని సేవగా భావించి మంచి పనులు చేయడం కూడా ఈ భావనకు విస్తృత అర్థంలో ఉదాహరణలుగా చెప్పవచ్చు. భక్తి అంటే కేవలం ప్రార్థన మాత్రమే కాకుండా సేవ కూడా భక్తిలో ఒక భాగమే అనే సందేశాన్ని ఈ మార్గం అందిస్తుంది.

5. అర్చనం — పూజ ద్వారా ఆరాధన

పుష్పాలు, ఫలాలు, నైవేద్యాలు సమర్పిస్తూ భగవంతుని పూజించడం అర్చన భక్తి. ఆలయంలో లేదా ఇంటిలో శాస్త్రోక్తంగా పూజ చేయడం, దీపారాధన చేయడం, పుష్పాలతో దేవుడిని అలంకరించడం అర్చనలో భాగాలు. అర్చనలో సమర్పించే వస్తువుల కంటే వాటి వెనుక ఉన్న భక్తి, శ్రద్ధ, పవిత్రమైన మనస్సు ముఖ్యమైనవిగా భావించబడతాయి.

6. వందనం — నమస్కారం, ప్రార్థన

భగవంతునికి నమస్కరించడం, ప్రార్థించడం, తన కోరికలను మరియు కృతజ్ఞతను ఆయనకు తెలియజేయడం వందన భక్తి. నమస్కారం మనలో వినయాన్ని పెంచుతుంది. భగవంతుని ముందు తలవంచడం ద్వారా అహంకారాన్ని విడిచిపెట్టి, మనకంటే గొప్ప శక్తి ఉందనే భావనను అంగీకరించే

అవకాశం కలుగుతుంది.

౭. దాస్యం — సేవకుడిగా భావించడం

"నేను భగవంతుని సేవకుడిని" అనే భావనతో ఆయనకు సేవ చేయడం దాస్య భక్తి. హనుమంతుడు దాస్య భక్తికి ప్రసిద్ధ ఉదాహరణగా చెప్పబడతాడు. శ్రీరాముని పట్ల ఆయనకు ఉన్న అచంచలమైన సేవాభావం, విధేయత, అంకితభావం దాస్య భక్తికి ప్రతీకగా నిలుస్తాయి.

౮. సఖ్యం — భగవంతునితో స్నేహభావం

భగవంతుడిని తనకు అత్యంత ఆత్మీయమైన స్నేహితుడిగా భావించి, ఆయనతో మనసులో సంభాషించడం సఖ్య భక్తి. సుఖదుఃఖాలను భగవంతునితో పంచుకోవడం, ప్రతి సందర్భంలో ఆయన తనకు తోడుగా ఉన్నాడనే విశ్వాసంతో జీవించడం ఈ భక్తి మార్గం యొక్క ప్రత్యేకత. స్నేహంలో ఉండే ఆత్మీయత, విశ్వాసం ఈ భక్తిలో కనిపిస్తాయి. సఖ్య భక్తికి కుచేలుడు (సుదాముడు) శ్రీకృష్ణునితో కలిగిన ఆత్మీయ స్నేహం ఒక ఉదాహరణగా చెప్పబడుతుంది

౯. ఆత్మనివేదనం — సంపూర్ణ శరణాగతి

నవవిధ భక్తిలో సంపూర్ణ శరణాగతి భావాన్ని ప్రతిబింబించే మార్గం ఆత్మనివేదనం. తన శరీరం, మనస్సు, ఆలోచనలు, కర్మలు, జీవితం అన్నింటినీ భగవంతునికి సమర్పించడమే ఆత్మనివేదనం. "నావల్లకాదు, భగవంతుని అనుగ్రహంతోనే అన్నీ జరుగుతున్నాయి" అనే శరణాగతి భావన ఇందులో ప్రధానమైనది. అహంకారం, స్వార్థం విడిచి దైవ సంకల్పానికి తనను తాను అర్పించుకోవడం ఈ మార్గం యొక్క అంతరార్థం.

నవవిధ భక్తి మార్గాలు తొమ్మిది వేర్వేరు పద్ధతులుగా కనిపించినప్పటికీ వాటి అంతరార్థం ఒక్కటే – భగవంతునిపై ప్రేమ, విశ్వాసం, శరణాగతి మరియు సేవాభావాన్ని పెంపొందించుకోవడం. ప్రతి ఒక్కరూ ఒకే విధంగా భక్తిని ఆచరించాల్సిన అవసరం లేదు. కొందరికి భజనలు వినడం ఇష్టం ఉండవచ్చు, మరికొందరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. ఇంకొందరు ధ్యానం, నామస్మరణ లేదా పూజ ద్వారా దైవాన్ని ఆరాధించవచ్చు. అందుకే నవవిధ భక్తి మనిషి స్వభావానికి అనుగుణంగా భగవంతుని ఆరాధించే విభిన్న మార్గాలను చూపిస్తుంది. నిజమైన భక్తి ఆలయంలో ప్రారంభమై జీవితంలో ప్రతిఫలించాలి. భగవంతుని పూజిస్తూ, అదే సమయంలో మనుషులను బాధపెడితే ఆ భక్తి యొక్క పరమార్థం నెరవేరదు. ప్రేమ, దయ, సేవ, సత్యం, వినయం, క్షమ, ధర్మం వంటి విలువలను జీవితంలో ఆచరించడం కూడా భక్తిలో అంతర్భాగమే. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, తల్లిదండ్రులను గౌరవించడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం వంటి మానవతా కార్యక్రమాలను దైవసేవగా భావించినప్పుడు భక్తి మరింత అర్థవంతమవుతుంది. ప్రతి జీవిలోనూ దైవత్వాన్ని దర్శించే దృష్టి భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో గొప్ప స్థానాన్ని కలిగి ఉంది. ప్రతి ఒక్కరూ భగవంతుని అంశగా దిగి వచ్చిన వారే. అందరిలోనూ భగవంతుడిని దర్శించడం అలవాటు అయితే విశ్వరూప సందర్శనం జరిగినట్లే.

info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

NRT
AP Non Resident Telugu Society

వైకుంఠ ఏకాదశి 2026

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో **డిసెంబర్ 20 నుండి 31** వరకు అన్ని రకాల విఐపీ బ్రేక్ దర్శనాలు నిలిపివేయబడతాయి.

- టి.టి.డి. స్వీయ సిఫారసు (Self-Referral) ద్వారా జరిగే విఐపీ బ్రేక్ దర్శనాలకు మాత్రమే మినహాయింపు ఉంటుంది.
- ఈ 10 రోజులలో విఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఎటువంటి సిఫారసు లేఖలను టి.టి.డి. స్వీకరించదు.
- విదేశాల్లో ఉన్న మన తెలుగు వారందరూ ఈ విషయాన్ని గమనించి, తిరుమల సందర్శనకు తగిన విధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని మనవి.

Due to Vaikunta Ekadasi, TTD has suspended all VIP Break Darshans at Tirumala from **December 20 to 31, 2026**, except TTD self-referral darshans, and no recommendation letters will be accepted during this period.

NRTs are requested to take note and plan their Tirumala visit accordingly.

అక్షర సామ్రాజ్యానికి కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



తెలుగు భాషను ప్రేమించే ప్రతి హృదయంలో కొన్ని పేర్లు శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆ పేర్లలో ఒకటి విశ్వనాథ సత్యనారాయణ. ఒక కవిగా, ఒక నవలా రచయిత గా. ఒక నాటకకర్త గా, ఒక విమర్శకుడి గా.ఒక సాహిత్య తపస్వి గా ఏ ప్రక్రియను ఎంచుకున్నాఅందులో తనదైన ముద్రను వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. అందుకే తెలుగు సాహిత్య లోకం ఆయనను ఆప్యాయంగా "కవి సామ్రాట్" గా గౌరవించింది. 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని ఆయన రచనలతో విస్తరించిన తీరు అసాధారణం. 1895 సెప్టెంబరు 10న కృష్ణా జిల్లా నందమూరు గ్రామంలో జన్మించిన విశ్వనాథ సత్యనారాయణకు చిన్ననాటి నుంచే తెలుగు, సంస్కృత భాషలపై మక్కువ ఏర్పడింది. మచిలీపట్నంలోని నేషనల్ కాలేజీలో విద్యాభ్యాసం సాగుతున్న సమయంలో ప్రముఖ కవి, పండితుడు చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి వద్ద శిష్యరికం ఆయన సాహిత్య ప్రయాణానికి బలమైన పునాది వేసింది. విశ్వనాథ వారి సాహిత్య విస్తృతి చూస్తే ఒక మనిషి జీవితకాలంలో ఇంత విస్తారమైన రచనా సంపదను ఎలా సృష్టించగలిగారనే ఆశ్చర్యం కలుగుతుంది. నవలలు, పద్యకావ్యాలు, ఖండకావ్యాలు, నాటకాలు, రేడియో నాటకాలు, వ్యాసాలు, విమర్శలు... ఇలా అనేక ప్రక్రియల్లో ఆయన రచనా ప్రస్థానం సాగింది. ఆయన రచనల పరిమాణమే కాదు, వాటి వెనుక ఉన్న అధ్యయనం, ఆలోచన, భాషా వైభవం కూడా ప్రత్యేకమైనవి. అందుకే విశ్వనాథను ఒకే కోణంలో చూడటం సాధ్యం కాదు.

విశ్వనాథ సత్యనారాయణ పేరు వినగానే గుర్తుకొచ్చే మహత్తర రచనల్లో "వేయిపడగలు" ఒకటి. ఇది కేవలం

ఒక నవల కాదు. ఒక సమాజం మారుతున్న తీరును, ఒక సంస్కృతి తన పాత రూపాలను కోల్పోతున్న విధానాన్ని, కాలం మనుషుల జీవితాలపై చూపించే ప్రభావాన్ని పరిశీలించే విస్తృతమైన సాహిత్య దర్పణం. పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో భారతీయ గ్రామీణ జీవన విధానం, ఆచారాలు, కళలు, సంప్రదాయాలు ఎలా మారుతున్నాయనే అంశాలను రచయిత తనదైన దృష్టితో చిత్రించారు. ఈ నవలను పి.వి. నరసింహారావు "సహస్రఫణ్" పేరుతో హిందీలోకి అనువదించారు. 1934లో ఆంధ్ర విశ్వకళాపరిషత్ నిర్వహించిన నవలల పోటీలో ఇది ప్రథమ బహుమతి పొందింది. కాలం మారుతుంది...సమాజం మారుతుంది...కానీ మన మూలాలను మనం ఎలా గుర్తుంచుకోవాలి? "వేయిపడగలు" వంటి రచనలు ఈ ప్రశ్నలను మన ముందుంచుతాయి. విశ్వనాథ అంటే గంభీరమైన భాష, సంస్కృత పదసంపద, ఛందోబద్ధమైన రచనా వైభవం గుర్తుకు రావచ్చు. కానీ అదే విశ్వనాథ ★"కిన్నెరసాని పాటలు"★లో మరో రూపంలో కనిపిస్తారు. ప్రకృతిని, మానవ భావోద్వేగాలను కలిపి మధురమైన గేయరూపంలో పలికించిన ఈ రచన ఆయనలోని సున్నితమైన కవిని మనకు పరిచయం చేస్తుంది. ఇదే విశ్వనాథ ప్రత్యేకత. ఒక వైపు మహాకావ్య గాంభీర్యం... మరో వైపు గేయ కవిత్వపు మాధుర్యం. ఆయన సొంతం.

విశ్వనాథ సాహిత్య శిఖరాల్లో అత్యంత ప్రముఖమైనది "శ్రీమద్రామాయణ కల్పవృక్షం." వాల్మీకి రామాయణాన్ని ఆధారంగా చేసుకుని, తనదైన సృజనాత్మక దృష్టితో, తెలుగు భాషా వైభవాన్ని ప్రతిబింబించేలా ఆయన ఈ కావ్యాన్ని తీర్చిదిద్దారు. ఈ మహాకావ్యానికి లభించిన జ్ఞానపీఠ పురస్కారం తెలుగు సాహిత్య చరిత్రలో ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. విశ్వనాథ సత్యనారాయణ జ్ఞానపీఠాన్ని అందుకున్న తొలి తెలుగు రచయితగా చరిత్రలో నిలిచారు. అది ఒక్క రచయితకు వచ్చిన గౌరవం మాత్రమే కాదు. తెలుగు అక్షరానికి దేశం ఇచ్చిన గౌరవం. ఆధునిక సాహిత్య ప్రవాహాలు బలంగా వినిపిస్తున్న కాలంలోనూ విశ్వనాథ సత్యనారాయణ తనకు నమ్మకమైన సాంప్రదాయ సాహిత్య మార్గాన్ని విడిచిపెట్టలేదు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వేద విజ్ఞానం పట్ల ఆయనకు గాఢమైన గౌరవం ఉండేది. ఆయన రచనల్లో వస్తువుతో పాటు రచనా శిల్పానికి కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఆయన రచనలను చదివినప్పుడు మనకు కేవలం కథ కనిపించదు. ఒక కాలం కనిపిస్తుంది.ఒక సంస్కృతి కనిపిస్తుంది.ఒక జీవన విధానం కనిపిస్తుంది. ఒక ఆలోచనా ప్రపంచం కనిపిస్తుంది. అందుకే ఆయన సాహిత్యం కాలాన్ని దాటి నిలిచింది. జ్ఞానపీఠం, పద్మభూషణ్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, కళాప్రపూర్ణ వంటి అనేక గౌరవాలు విశ్వనాథను వరించాయి. అయితే ఒక మహారచయితను కేవలం పురస్కారాలతో కొలవడం సాధ్యం కాదు. పురస్కారం ఒక సందర్భాన్ని గుర్తిస్తుంది. సాహిత్యం మాత్రం తరాలను గుర్తు చేస్తుంది. విశ్వనాథ సాహిత్యం ఆ పని చేసింది. విశ్వనాథ సత్యనారాయణ మన తెలుగు వారు కావడం మన అదృష్టం.

NRT
AP Non Resident Telugu Society

APNRTS Membership

Supporting AP NRIs, Wherever You Are

Services Available

- Pravasandhra Bharosa Bima
- 24/7 Emergency & Ambulance Support
- Import & Export Business Guidance
- VIP Darshan Facilities
- Repatriation Support

Scan the QR Code to Register



24/7

Join APNRTS Now

+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in

Powered by NamastheAndhra.com